నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
ఆదివారం 23 మార్చి 2025 పేజీలు 8

## ఘనంగా మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి



4 లో...

# నీటి సంరక్షణ మనందరి బాధ్యత

**భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**డ్వామా కార్యాలయంలో 'జలశక్తి' కేంద్రం ఏర్పాటు**

**కలెక్టర్, నూకసానితో కలిసి కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి డాక్టర్ స్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో అన్ని వర్గాల ప్రజలను ముఖ్యంగా రైతుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలను పటిష్టంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలులోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జలశక్తి కేంద్రాన్ని శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీలతో కలిసి మంత్రి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాల నమూనాలను పరిశీలించారు. అనంతరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో నిర్మించనున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా డ్వామా కార్యాలయంలో జలశక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రకాశం జిల్లా మొత్తం క్షామపీడిత ప్రాంతమని, జిల్లాలో నీటి సంరక్షణ చాలా అవసరమని అన్నారు. భావితరాలకు నీటిని అందించాల్సిన భాద్యత మనం దరిపై ఉందన్నారు. అందులో భాగంగా కరువు ప్రాంతాల్లో పంట కుంటలు, చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతల నిర్మా ణాలతో పాటు ఇంటి రూఫ్ వాటర్‌ని నిల్వ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థతో పాటు ఇరిగేషన్, గ్రామీణ మంచి నీటి సరఫరా, భూగర్భ జలశాఖలను సమన్వయం చేస్తూ డ్వామా కార్యాలయంలో జలశక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రం నుండి జిల్లాలో నీటి సంబంధిత సమస్యలతో పాటు నీటి సంరక్షణకు చేపట్టే కార్యక్రమాలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. రాబోవు మూడు, నాలుగు నెలల్లో నీటి సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ బాల శంకరరావు, భూగర్భ జల శాఖ డిడి విద్యాసాగర్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, తదితరులు పాల్గొన్నారు.





## ఇఫ్తార్ విందు ఇచ్చిన ఎమ్మెల్యే వేగేశన





కర్లపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ముస్లిం లకు కర్లపాలెం దండుబాటలోని ఈద్గా వద్ద వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మరాజు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసామి రెడ్డి, మండల పార్టీ నాయకులు షేక్ బాజి, పఠాన్ అహ్మద్ భాషా, యేపూరి భూపతిరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, వసంతరెడ్డి, సయ్యద్ రఫీ, గఫూర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో దాతల దాతృత్వం అభినందనీయం

**దివ్యాంగులకు 40 స్కూటీలను అందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్**





అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 40 మంది దివ్యాంగులకు నాలుగు చక్రాల స్కూటీలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందజేశారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయం వద్ద పెదనాన్న, మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దాతలు ఎస్ఆర్ఆర్, అసిస్ట్ ఇండియా, సింథైడ్ సంస్థల సహాయ సహకారాలతో సేకరించిన సుమారు 40 స్కూటీలను దివ్యాంగులకు మంత్రి రవికుమార్ అందించారు. అనంతరం లబ్ధిదారులైన 17 మందికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. దివ్యాంగులకు స్కూటీలు అందించడానికి ముందుకు వచ్చి, అద్దంకి నియోజకవర్గంలో

మిగతా 3లో



## మత్స్య శాఖ కమిషనర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: మత్స్య సంపద, ఆక్వా సాగు పెంచడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్ రమా శంకర్ నాయక్ అన్నారు. బాపట్ల జిల్లా పర్యటనకు వచ్చిన కమిషనర్ రమా శంకర్‌నాయక్ స్థానిక కలెక్టరేట్‌కు శనివారం చేరుకున్నారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన కమిషనర్‌ను కలెక్టర్ జె.వెంకట మురళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఉన్నారు. అనంతరం బాపట్ల, చీరాలలోని రొయ్యల హేచరీలు, పాలీచీట్ యూనిట్లు, బయోఫ్లోక్ టెక్నాలజీతో నడిచే యూనిట్లు, రొయ్యల ఫామ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు బి.కృష్ణకిషోర్, మత్స్యశాఖ అధికారులు, ఆక్వా చెరువులు, ప్రాసెసింగ్ యూనిట్ల నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఏసిబి వలలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

**ఉద్యోగి నుంచి రూ.17,500 లంచం డిమాండ్**

**రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్**

**వివరాలు వెల్లడించిన ఒంగోలు ఏసిబి డిఎస్పీ శిరీష**







చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి పట్టణంలోని ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, అదే పాఠశాలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అటెండర్ వీరయ్య నుంచి జీతం బిల్లుల కోసం రూ.17,500 లులంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఒంగోలు ఎసిబి డిఎస్పీ శిరీష తెలిపారు. విలేకరుల సమావేశంలో ఏసీబీ డిఎస్పీ శిరీష మాట్లాడుతూ చీమకుర్తిలోని గిరిజన సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అటెండర్ వీరయ్యకు సంబంధించిన సమ్మర్ వెకేషన్ హాలిడేస్‌లో అటెండెన్స్ షీట్ సబ్మిట్ చేయాల్సి

మిగతా 3లో



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాదె మధు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని పరిశావారిపాలెం గ్రామంలో తన అభిమాని వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులు సుబ్బారెడ్డి శివపార్వతి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు పర్చూరు వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి. వారి వెంట గోవతోటి విజయ్, కుంచల వీరరాఘవరెడ్డి, దేగల రవి రెడ్డి, అలవల అశోక్ రెడ్డి, బాల శివ కృష్ణారెడ్డి, కుంచల కిరణ్ కుమార్ రెడ్డి,దొంతి మాను గోపిరెడ్డి, కావూరి శ్రీనివాసు రెడ్డి, గాదె యువసేన, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మెడికల్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలో పలు మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీ దుకాణాల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, ఈగల్ టీం, డ్రగ్ కంట్రోల్ టీం, పట్టణ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. సోదాలు నిర్వహించిన మెడికల్ దుకాణాల్లో అవకతవకల ఆధారాలు గోప్యంగా ఉంచారు.

## రాకేష్‌వర్మ పుట్టినరోజు వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాకేషవర్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాకేష్ వర్మకు కూటమి నాయకులు, కార్యకర్తలు టపాసులు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన కేక్ ను కట్ చేయగా హర్షాతి ధ్వనులతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకట స్వామి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,దొప్పలపూడి రాజశేఖర్, మాడా శ్రీనివాసరావు, చీరాల శ్రీనివాసరెడ్డి, పిట్ల వసంతరెడ్డి, పీతా శ్రీనివాస రావు, నక్కల శేషాద్రి, పఠాన్ అహ్మద్ బాష,పిట్టు తిరుమల రెడ్డి,బాల శంకర్ రెడ్డి,కట్టా సుజాత,విజయ ,ఎం.బుల్లియ్య, ప్రకాశరావు, మద్దాల ముసలయ్య జనసేన పార్టీ నాయకులు గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్ర, మాడసాని బాలజీ, కుమ్మరికుంట దాస్ ,గఫూర్ ,చిన్న తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రికి వినతి



అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు శనివారం వినతిపత్రం అందించారు. కాంటాక్ట్ ఎంప్లాయిస్ కు రావలసిన 17 నెలల పిఆర్సి ఏరియర్స్ ఇప్పించమని, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను సంస్థలో విలీనం చేసుకుని నేరుగా జీతాలు చెల్లించా ల్సిందిగాను, 2019 నుంచి 2023 లోపు ఉద్యోగంలో చేరిన వారికి పాత జీతాలు గుర్తింప చేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో కాంట్రాక్టు ఉద్యోగులు శ్రీనివాసరావు, అమర్నాథ్, పవన్ కుమార్, రవికుమార్, కృష్ణ తదితరులు ఉన్నారు.

# వంతెన నిర్మాణానికి శంకుస్థాపన





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అనగాని అంటే అభివృద్ధి , అభివృద్ధి అంటే అనగానే అని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తెలియజేశారు. నిజాంపట్నం మండలం ఆముదాల పల్లి పంచాయతీ కొమురవోలు నుండి కళ్లిపాలెం, చెక్క వారి పాలెం, ప్రజ్ఞం తదితర గ్రామాలు సౌకర్యార్థం కోసం రేపల్లె మెయిన్ డ్రైనేజ్ నుంచి 8 కోట్ల 20 లక్షల వ్యయంతో శనివారం వంతెన నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తూ పోతూ ఉన్నప్పటికీ ఆ వంతెన ఏ నాయకుడు పట్టించుకోలేదని అన్నారు. నాలుగు గ్రామాల ప్రజల 20 సంవత్సరాల కళ రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద వల్లే నెరవేరిందని చెప్పారు. ఈ వంతెన నిర్మాణం వలన వ్యవసాయ రైతులు, ఆక్వా సాగు చేసే రైతులు మేలు కలుగుటమే కాక భూములు రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. వంతెన నిర్మాణమే కాకుండా నిజాంపట్నం, రేపల్లెకు వెళ్లే ప్రధాన రహదారికి వంతెన దగ్గర నుండి సిసి రోడ్లు వేయటం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్ర మంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ అంతానీ మురళీ ధరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, సాగునీటి సంఘం అధ్యక్షు డు రాగం కళ్యాణ్, టిడిపి సీనియర్ నాయకుడు నల్ల పాటి ఎల్లయ్య, స్థానిక సర్పంచ్ కృష్ణ, మరియు డిఈ, ఏఈ,, టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హిమనీ నదాలను కాపాడుకోవాలి: ఆళ్ల విజయలక్ష్మి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజలందరూ మంచినీటిని పొదుపుగా వాడుకొని, భవిష్యత్ తరాల వారికి సుఖమైన జీవనాన్ని అందించాల్సి ఉందని దానికి అనుకూలంగా హిమనీ నదాలను కాపాడుకోవాలి అన్నారు డ్వామా పీడీ ఆళ్ల విజయలక్ష్మి. అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో స్థానిక ఆహార శాస్త్ర, సాంకేతిక కళాశాలలో జరిగిన సభకు కళాశాల ఏడి డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డ్వామా పీడీ ఏవి విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల మంది తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. 360 కోట్ల మంది కి సురక్షితమైన మంచి నీటి సౌకర్యం అందుబాటులో లేదు, ప్రపంచం సుదూర కాలం లోనే తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కోనుంది. దీన్ని అధిగమించడానికి ప్రజలందరూ మంచినీటిని పొదుపుగా వాడుకొని, భవిష్యత్ తరాల వారికి సుఖమైన జీవనాన్ని అందించాల్సి ఉంది. హిమనీ నదాలను కాపాడుకోవాలి. భూతాపం వల్ల హిమనీ నదాలు సత్వరం కరిగిపోవడం వల్ల, నీటి కొరత ఏర్పడుతున్నది. భవిష్యత్ తరాల మనుగడ కోసం భూతాపాన్ని కూడా అందరం కలిసికట్టుగా కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేశారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయి బాబు, న్యాయవాది తోట రామాంజనేయులు, కరణం రవీంద్ర, మానం అప్పారావు, సహదేవుడు, సీనియర్ సిటిజన్ శంకర్ రావు, అధ్యాపకులు డాక్టర్ సోమేశ్వర రావు, అరుణ కుమారి, ది లీప్ సెన్, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక పంట దిగుబడి కోసం నీటి కుంటల నిర్మాణం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వర్షాకాలంలో నీటిని ఒడిసిపెట్టి పంటకు వినియోగించుకోవడం ద్వారా అధిక దిగుబడి మరియు భూగర్భ జలాల రక్షణకు పంట (నీటి)కుంటల నిర్మాణం దోహదపడుతుందని ఎంపీపీ డి.వి.లలిత కుమారి అన్నారు. శనివారం ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలో దేవాదాయ భూముల్లో పంట కుంటల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంపీపీ డి.వి.లలిత కుమారి మాట్లాడుతూ రైతులకు ఏటా ఆదాయం వచ్చేలా పంట సంజీవని-నీటి కుంటల నిర్మాణం చేయడం జరుగుతుందని,వీటిలో నీటితో పాటు రైతులు సేద్యం చేయడంతో పాటు కుంట చుట్టు పండ్లు, కూరగాయలచెట్లు పెంచేలా నూతన నమూనా ఉందని,బాతులు,చేపల పెంపకం కు కూడా అవకాశం ఉందని,తద్వారా రైతు అదనపు ఆదాయం సమకూర్చుకోవచ్చని అన్నారు.ముఖ్యంగా రాష్ట్రంలో 300 గ్రామాల్లో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో అడుగంటినందున,అందులో మన బాపట్ల జిల్లాలో 18 గ్రామాలు ఉండటం దురదృష్టకరమన్నారు.ఎంపీడీవో ఎస్.వెంకటరమణ మాట్లాడుతూ పంట కుంటల నిర్మాణం చేసుకునే రైతులకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా 50వేల రూపాయలు అందజేయ డం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.వి.లలిత కుమారి, జెడ్పిటిసి టి.ఉదయ భాస్కరి, గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయి, ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, ఏపీఓ శివపార్వతి, కార్య దర్శి కోట శ్రీనివాసరావు,టెక్నికల్ అసిస్టెంట్ పి సుధీర్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్తాండవ కృష్ణ,ఉపాధి కూలీలు,రైతులు పాల్గొన్నారు.

## జిల్లా రైతులకు సేంద్రీయ చిరుధాన్యాల సాగుపై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాలలో బాపట్ల జిల్లా రైతులకు ఇండియన్ కౌన్సిలర్ అగ్రికల్చర్ రీసెర్చ్, ఐ ఐ ఎం ఆర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ 2025లో భాగంగా సేంద్రియ చిరుధాన్యాలు- సాగు,సస్య రక్షణ, ఆరోగ్య ఉపయోగాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల పై శిక్షణా కార్యక్రమం లో భాగంగా జన్యు శాస్త్ర, మొక్కల శాస్త్ర విభాగం ప్రొఫెసర్ , హెడ్ డా. లాల్ అహ్మద్ మాట్లాడుతూ చిరుధాన్యాలు పండించడం అంటే ఆరోగ్యాన్ని పండించడం. చిరుధాన్యాలు చిన్నవే అయిన పోషక విలువలలో మహా మెరుగైనవి అని తెలియజేశారు. చిరుధాన్యాలు పోషక ఆహార ఘనులు, చిరుధాన్యాలు వాతావరణ మార్పులను తట్టుకుంటాయని వివరించారు. అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ మెంబర్ సెక్రటరీ డా.మండవ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరుధాన్యాల యొక్క ఆరోగ్య ఉపయోగాలు వివరించారు. కీటక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ డా.టీ. మధుమతి చిరుధాన్యాలను ఆశించే పురుగులు, వాటి నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డా. వినయ్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ , డా.ఎన్ . కిరణ్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎం. తుషార అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితరులు పాల్గొన్నారు.



## నేతలకు మంత్రి గొట్టిపాటి పరామర్శ

అద్దంకి, మేజర్‌న్యూస్: తెదేపా మండల పార్టీ అధ్యక్షులు, కవలకూరు గ్రామానికి చెందిన కఠారి నాగేశ్వరరావు, పట్టణానికి చెందిన పట్టణ నాయకులు వ్యాపార వేత్త గట్టుపల్లి రామారావులను మంత్రి గొట్టిపాటి పరామర్శించారు. ఇద్దరు నేతలు గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వారి స్వగృహాలకు వెళ్లి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకు న్నారు. గరటయ్య కాలనీకి చెందిన బి. వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. మంత్రి వెంట కరి పరమేష్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కుందారపు రామారావు, రంగిశెట్టి సాంబశివరావు (లహరి) సంధిరెడ్డి శ్రీనివాసరావు, కాకాని అశోక్, కోనేటి అనిల్, తదితరులున్నారు.

## ప్రజాదర్బార్‌తోనే సమస్యలకు పరిష్కారం: ఎమ్మెల్యే కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని జవహర్ నగర్‌లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు తన ఆరోగ్యం లెక్క చేయక సెలైన్ బాటిల్‌తోనే ప్రజా దర్బార్‌కు విచ్చేసి ప్రజల నుండి వివిధ రకాల సమస్యలకు పరిష్కారాల కోసం అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజా దర్బార్‌లో నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు విచ్చేసి ప్రజలు ఇచ్చిన అర్జీలను కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూసి మిగతా వాటికి త్వరలోనే పరిష్కారం చూపిస్తారు. ఈ ప్రజాదర్బార్‌లో సుమారు 150 అర్జీల వరకు వివిధ రకాల సమస్యలకు అర్జీలు శాసనసభ్యులు వారికి సమర్పించారు. ఈ ప్రజా దర్బార్లో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రజా దర్బార్‌కు వివిధ మండలాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చారు.

## జల సంరక్షణకు సమిష్టి కార్యచరణ అవశ్యం: డాక్టర్ డిడి స్మిత్




బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని శనివారం డాక్టర్ ఎన్టీఆర్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ వ్యవసాయ కళాశాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ ఆధ్వర్యంలో బాపట్ల లోని పాత బస్టాండ్ నుండి చీలు రోడ్డు వరకు సాగిన ర్యాలీ తిరిగి కళాశాలకు చేరుకుని ఆడిటోరియం లో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ వనరుల ప్రాధాన్యత, భూగర్భ జలాలు సంరక్షణ, నీటి వనరుల పొదుపు, నీటి కాలుష్య నివారణ బాధ్యత మనందరిదని దీనికి సమిష్టి కార్య చరణ అవశ్యమని విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి రవి బాబు, డాక్టర్ హెచ్ వి హేమకు మార్, ఓ ఎస్ ఏ డాక్టర్ ఎన్ అశోక్ కుమార్, డాక్టర్ కెవిఎస్ రామిరెడ్డి, డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.









# నీటిని వృథా కానివ్వొద్దు

## జల సంరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి
## ప్రతి రైతు పొలంలో 'ఫారం పాండ్'లను నిర్మించుకోవాలి
## కనుమళ్ళలో 'ఫారం పాండ్'కు భూమి పూజ, ప్రతిజ్ఞ
## ఎస్‌కొండలో 'ఫారం పాండ్'ను కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన మంత్రి డోల శ్రీబాలవీరాంజనేయస్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : సమస్త జీవకోటికి నీరే ప్రాణాదారమని, జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో అన్నీ వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. శనివారం కొండపి నియోజక వర్గం, సింగరాయకొండ మండలం, కనుమళ్ళ గ్రామంలో నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫారం పాండ్ (రైతువారి కుంట)కు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి భూమి పూజ చేసి, నీటి సంరక్షణపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి సింగరాయకొండలో రూ.2.30 లక్షలతో నిర్మించిన ఫారం పాండ్‌ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఒంగోలులోని డ్వామా కార్యాలయంలో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, డ్వామా ఇరిగేషన్, భూగర్భ జల శాఖ ఆర్ డబ్ల్యూ ఎస్. శాఖల అధికారులు సమన్వయంతో జిల్లాలో నీటి సమస్య ఎక్కడ నెలకొని వున్నా ఆ సమస్యకు పరిష్కారం చూపేలా ఈ జల శక్తి కేంద్రం పని చేస్తుందన్నారు. దీనితో పాటు సింగరాయకొండ మండలం, కనుమల్ల గ్రామంలో ఫారం పాండ్ నిర్మాణానికి భూమి పూజ, అలాగే సింగరాయకొండలో నిర్మించిన ఫారం పాండ్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. వీటన్నిటి లక్ష్యం ఒక్కటేనని, నీటిని సంరక్షించుకుంటూ ప్రతి నీటి బొట్టును భూమిలో ఇంకే విధంగా చర్యలు చేపట్టడం, నీటి వృధా కాకుండా చర్యలు తీసుకోవడమేనని మంత్రి అన్నారు. ప్రకాశం జిల్లా కరువు కాటకాలు ఎక్కువగా వున్న ప్రాంతమన్నారు. ఈ రోజు నీరు ఉంటేనే జీవకోటి మనుగడ సాధ్యమని ప్రజలంతా గుర్తించి జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు కర్నూల్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీలైనంత మేరకు రైతులను భాగస్వాములను చేసి ప్రతి రైతు పొలంలో పారం పాండ్‌లను నిర్మించుకోనేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ నీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగంగా రానున్న 3, 4 నెలల కాలంలో 30 వేల ఇంకుడు గుంతలు, అదే విధంగా 9,500 ఫారం పాండ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. వీటన్నిటిని 4 నెలల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని ఫారం పాండ్ లను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమాల్లో డ్వామా పిడి జోసఫ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రోకార్బన్ అన్వేషణ ప్రాజెక్టులు, పథకాల అమలుకు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్: హైడ్రోకార్బన్ అన్వేషణ ప్రాజెక్టులు, పథకాలు అమలకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. గత 5 సంవత్సరాలలో దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైడ్రోకార్బన్ అన్వేషణ ప్రాజెక్టులు, పథకాలు, కార్యక్రమాలు, కనుగొన్న నిల్వలు, కేటాయించిన, వాడిన నిధుల, నైపుణ్యం, శిక్షణ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ సహాయక మంత్రి సురేష్ గోపి వివరణ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ప్రభుత్వ కాంట్రాక్టు ఒప్పందంతో హైడ్రోకార్బన్ అన్వేషణ ప్రాజెక్టులను అమలు చేస్తాయని, దీనికి ప్రభుత్వం ఏమీ ఖర్చు చేయదని, కాంట్రాక్టర్లు స్వంత రిస్కుతో ఈ ప్రాజెక్టులు చేపడతారని, గత 5 సంవత్సరాలలో దేశంలో ప్రభుత్వం 96 బ్లాకులు ఇవ్వగా, అందులో ఆంధ్రప్రదేశ్‌లో 3 బ్లాకులు ఇవ్వబడ్డాయని, జాతీయ చమురు కంపెనీలు, ఇతర ఆపరేటర్లు కొత్త క్రూడ్ ఆయిల్, సహజ వాయువుల వనరులను కనుగొనుటకు, మూతబడిన చమురు, గాస్ బావులు తిరిగి తెరుచుటకు ప్రభుత్వం పలు విధాన, సాంకేతిక చొరవలు చేపట్టిందని తెలిపారు. అందులో సహజ వాయువుల మార్కెటింగ్ సంస్కరణలు 2020, హైడ్రోకార్బన్ అన్వేషణ, లైసెన్సింగ్ విధానం 2019లో తక్కువ రాయల్టీ ధరలు, సున్నా ఆదాయ వాటా, డ్రిల్లింగ్ నిబద్ధత లేకపోవుట, దేశ దూర ప్రాంతాలలో అన్వేషణ చేయు సంస్థలకు ఒక మిలియన్ చదరపు కిలో మీటర్లు ప్రాంతం కేటాయింపు, భూకంపాల డేటా, బావుల డ్రిల్లింగుకు రూ.7,500 కోట్లు ఖర్చుచేయడం మియు కొత్త బావుల ఉత్పత్తులకు నిర్వహరణ ధర కన్నా 20 శాతం ప్రీమియం కల్పన ముఖ్యాంశాలని తెలిపారు. దేశంలో 434.31 ఆయిల్ యం.యం.టిలు, 643.43 గాస్ బి.సి.యంలు వుండగా ఆంధ్రప్రదేశ్‌లో 3.32 ఆయిల్ యం.యం.టిలు 20.82 గాస్ బి.సి.యంలు నిల్వలున్నాయని తెలిపారు. అన్వేషణలో నైపుణ్యం, శిక్షణ పెంపుదలకు ఆయిల్ అండ్ నాచురల్ గాస్ కార్పొరేషన్ తన సంస్థల ద్వారా అనేక చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.



## ప్రజాసేవకు దాతల దాతృత్వం అభినందనీయం

**మొదటి పేజీ తరువాయి** ప్రజలకు సేవ చేసే కార్యక్రమంలో భాగమైనందుకు దాతలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందించారు. అద్దంకి అభివృద్ధికి దాతలు ముందుకు రావడం శుభపరిణామమని తెలిపారు. గతంలో కూడా సిఎస్ఆర్ నిధులను సమర్ధవంతంగా వినియోగించుకుని నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. నియోజ కవర్గంలోని చాలా ప్రాంతాల్లో కమ్యూ నిటీ హాళ్ల నిర్మా ణం చకచకా జరు గుతోందని, కూట మి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత సుమారు తొమ్మిది కమిటీ హాళ్లు నిర్మించినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాదికి మరో 10 కమ్యూనిటీ హాలులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. దాతల సహకారంతో అద్దంకి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి మహిళా విద్యార్థికి ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉండే యువతకు ఉపాధి కల్పించేందుకు ఎవరు ముందుకు వచ్చిన వారికి మద్దతు ఇచ్చి ప్రోత్సహిస్తా మని చెప్పారు. కార్యక్రమం అనంతరం ప్రజావేదిక నిర్వహించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో కొంత మంది దీపం పథకం లబ్ధిదారులకు సబ్సిడీ అందడం లేదనే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సచివాలయం ఉద్యోగులతో చర్చించి ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు సబ్సిడీ అందేలా ఆదేశాలు జారీ చేశారు. అసిస్ట్ తరఫున జాస్తి విష్ణుప్రియ, సింథైడ్ కంపెనీ తరఫున సలామ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, తహసిల్దార్ శ్రీచరణ్, ఎంపిడివో సింగయ్య, తదితరులు ఉన్నారు.

## ఏసిబి వలలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

**మొదటి పేజీ తరువాయి** ఉంది. అందుకు సంబంధించిన జీతాలు బిల్లులను స్కూల్ ప్రిన్సిపాల్ అప్రూవల్ చేయాల్సి ఉండగా అందుకోసం ప్రిన్సిపాల్ రూ.17,500 లంచం అడిగారని, ఈ విషయాన్ని అవుట్ సోర్సింగ్ ఉద్యోగి వీరయ్య ఒంగోలులోని ఏసీబీ ఆఫీస్‌కు వచ్చి ఫిర్యాదు చేశాడని, ఏసీబీ టీం రెడ్ హ్యాండెడ్‌గా ఫిర్యాదుదారుడు నుంచి ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్ రూ.17,500 లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఏసీబీ రైడ్‌లో ఇన్స్పెక్టర్‌లు రమేష్‌బాబు, శేషు, ఎస్సైలు ప్రసాద్ షేక్ మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థినులకు ఫోక్సో చట్టంపై అవగాహన

చీమకుర్తి, మేజరన్యూస్: జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ అధ్వర్యంలో శనివారం స్పెషల్ జుడిషయల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేటట్ ఎస్.కోమలివల్లి ఫోక్సో కేసులపై అవగాహన సదస్సును చీమకుర్తి టౌన్‌లో ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించారు. సదస్సుకు సుమారు 200 మంది విద్యారినులు, తల్లితండ్రులు, అంగనివాడి టీచర్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎస్సై కృష్ణయ్య, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సుకన్య, సీడీపీఓ ఇవాంజలి, సిడబ్ల్యూసి మెంబర్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.


### గ్రామ పంచాయితీ కార్యాలయము - భట్టిప్రోలు

ఆర్.ఓ.సి.నెం. 12/2025 తేది : 22-03-2025

### టెండర్ ప్రకటన

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామ పంచాయితీ ఈ దిగువ షెడ్యూల్ దాఖలు 2025 - 26 వ సంవత్సరమునకు సంబంధించి టెండరు పద్ధతిపై సరఫరా చేయుటకు అవసరమైన సామాన్లు సీలు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి కలిగిన వారు ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. తేది : 29-03-2025 మధ్యాహ్నం 12-00 గం.లకు టెండర్లు స్వీకరించబడును. అదే రోజున మధ్యాహ్నం 3-00 గం.లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరవబడును. ఏ కారణము చేతనైనా టెండర్లు నిలిపి వేయుట, లేదా వాయిదా వేయుటకు కార్యదర్శి వారికి అధికారం కలదు.

షెడ్యూలు ::

| వ.నెం. | సరఫరా / పని వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1. | 2025 - 26వ సంవత్సరమునకు పబ్లిక్ హెల్త్ సామాన్లు సరఫరా చేయుట | - 500-00 |
| 2. | 2025 - 26వ సంవత్సరమునకు పి.డబ్ల్యు.యస్. సామాన్లు సరఫరా చేయుట | - 500-00 |
| 3. | 2025 - 26వ సంవత్సరమునకు పంపు సామాన్లు సరఫరా చేయుట | - 500-00 |
| 4. | 2025 - 26వ సంవత్సరమునకు స్టేషనరీ సరఫరా చేయుటకు | - 500-00 |
| 5. | 2025 - 26వ సంవత్సరమునకు విద్యుత్ సామాన్లు సరఫరా చేయుట | - 500-00 |
| 6. | 2025 - 26వ సంవత్సరమునకు పారిశుద్ధ్య సిబ్బందిని టెండరు పద్ధతి పై 1 సంవత్సర కాలం పాటు అనగా ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు పని చేయుటకు | - 100-00 |
| 7. | 2025 - 26వ సంవత్సరమునకు 36 ఆర్.సి.సి.బెంచీలు సప్లయి చేయుటకు | - 500-00 |

సం //కె.శ్రీనివాసరావు,
పంచాయితీ కార్యదర్శి, భట్టిప్రోలు

# వ్యవసాయం, మత్స్య సంపద విస్తీర్ణతతో ఆదాయం: కలెక్టర్



బాపట్ల మేజర్‌న్యూస్:వ్యవసాయం, మత్స్యసంపద ఉత్పత్తుల విస్తీర్ణంతో ఆదాయం వృద్ధి అయ్యే లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వివిధ శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో వృద్ధిరేటు 10.70శాతం లక్ష్యంతో అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. రసాయన ఎరువులు, పురుగు మందులు లేని సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ఈఆర్థిక సంవత్సరంలో 28,184 హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం సాగు చేశామన్నారు. ఏడుశాతం ఉత్పత్తి పెరుగుదల అయ్యేలా 30,998 హెక్టార్లకు సేంద్రియ వ్యవసాయం సాగు లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. తద్వారా జిల్లాకు రూ.4,943 కోట్లు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మత్స్య సంపద, ఆక్వా సాగు ద్వారా ఏడాదిలో రూ.12,440 కోట్లు ఆదాయం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఏడాదిలో 13.41 వృద్ధిరేటు సాధన దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధిపై రూపొందించే సమగ్ర ప్రణాళికను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అతితక్కువ నిధులతో ఆరు బీచ్‌లను అభివృద్ధి చేయడం ద్వారా ఏడాదికి రూ.535 కోట్లు ఆదాయం లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామన్నారు. అటవీ సంపద వృద్ధి చేయాలని ముందుకు సాగాలని ఆయన సూచించారు. ప్రస్తుతం జిల్లాలో రైల్వే లైన్ ద్వారా రూ.109 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. తాజాగా రైల్వే గూడ్స్ రేకో వంటి తదితర వనరులతో ఏడాదిలో వృద్ధిరేటు 5.83% పెరగనందన్నారు. గ్రామీణ నీటి సరఫరా మరింత పెంచడానికి రూ.167 కోట్లు పనులు చేయాలని ఆయన తెలిపారు. ప్రజా ప్రయోజనం కొరకు పైప్ లైన్ల నిర్మాణం పెంచాలన్నారు. విద్యుత్ శాఖ ద్వారా రూ.731 కోట్లు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రచించాలన్నారు. ప్రస్తుతం రూ.17.91కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణాలు లక్ష్యంగా పనులు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి



సంతమాగులూరు మేజర్‌న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా పనిచేసిన గొట్టిపాటి హనుమంతరావు 28వ వర్ధంతి వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి పుట్ట వారి పాలెం అడ్డు రోడ్డు నందు గల స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు కాంస్య విగ్రహానికి బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు చేవూరి వాసు రెడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్టా వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురు యాదవ్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు " ముక్కుసూటి - గొట్టిపాటి " అని పేరు తెచ్చుకున్న ఆయన సంత మాగులూరు సమితి అధ్యక్షులుగా రాష్ట్ర మంత్రిగా విలువలతో కూడిన రాజకీయాన్ని చేసి మచ్చలేని నాయకునిగా ఎదిగారని తేలప్రోలు రమేష్ బాబు అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో మోటుపల్లి వాసు ఎంపీపీ పెనుబర్ల యలమంద అట్లా పెద్ద వెంకటరెడ్డి చింత రామారావు కొనికి గోవిందమ్మ పాల్గొన్నారు.

## 27న ఎంపిపి ఎన్నిక బలపరీక్ష





త్రిపురాంతకం, మేజర్ న్యూస్:త్రిపురాంతకం మండల పరిషత్ ఎన్నిక గత ప్రభుత్వం లో మండలంలోని 18మండల ప్రాదేశిక సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆ క్రమంలో మండల పరిషత్ అధ్యక్షులుగా మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయ రెడ్డి, కోట్ల సుబ్బారెడ్డి వైకాపా నుండి ఎన్నికల బరిలో దిగారు. మండలంలోని 18 ఎంపీటీసీ స్థానాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంలో అధికారంలో ఉన్న వైకాపాలో రెండువర్గాలుగా విడిపోకూడదన్న ఆలోచనతో నాటి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పురపాలకశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మండలంలోని పార్టీ నాయకులందరినీ సమా వేశపరిచి కోట్ల సుబ్బారెడ్డిని మండల పరిషత్ అధ్యక్షులుగా మూడేళ్లపాటు మండల పరిషత్ అధ్యక్షులుగా కొనసాగే విధంగా ఇరువర్గాలను సర్దుబాటు చేసి ఒప్పించారు. మాజీ ఎంపీపీ ఆళ్ళ ఆంజనేయరెడ్డి భార్య ఆళ్ళ సుబ్బమ్మను, గొట్టిముక్కుల రిబ్కమ్మను మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా ఎంపిక చేశారు. రెండేళ్లపాటు ఆళ్ళ సుబ్బమ్మను మండల పరిషత్ అధ్యక్షురాలుగా పదవిలో కొనసాగే విధంగా షరతులతో కూడిన ఒప్పందం ప్రకారం సర్దుబాటు చేసుకున్నారు. ఆ తరువాత 2024 సార్వత్రిక ఎన్నికలు వచ్చి ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టింది దీంతో వైకాపాకు సభ్యులు ఉన్న ఎదురీత తప్పలేదు. ఆళ్ల సుబ్బమ్మకు ప్రత్యర్థిగా చల్ల జ్యోతి కొంతమందిని కూడగట్టుకుని తెలుగుదేశం పార్టీ మద్దతుతో ఎంపీపీ పోటీలో ఉన్నారు. ఎవరు ఏమను కున్నా రాజకీయాల్లో అనుభవం ఉన్న ఆంజనేయ రెడ్డి మండలంలో అధికార పార్టీకి ధీటుగా పనిచేయగల సమర్ధుడు అన్న పేరు ఉంది. ఈ తరుణంలో మండల పరిషత్ ఎన్నిక ఈనెల 27న సభ్యులు ఎవరికి ఎక్కువమంది మద్దతు తెలిపితే వారే ఎంపీపీ అవుతారు ఒక్కసారిగా మండలం అంతా రాజకీయ వేడి ఎక్కింది ఒప్పందం ప్రకారం ఎంపీపీ పదవిలో కొనసాగాల్సిన ఆళ్ళ ఈ బలపరీక్షలో అధికారం చేపట్టనుందా లేక ప్రస్తుత ఇన్చార్జిగా ఉన్న గొట్టిముక్కుల రిబ్కామ్మ తెలుగుదేశం పార్టీ అధికారంతో ఇదేవిధంగా రిబ్కమ్మ అధికార పార్టీ ఆమెతో తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీపీగా కొనసాగుతుందా అనే విషయాన్ని మండల ప్రజలు అనుకుంటున్నారు. చివరకు ఈనెల 27న ఎంపీపీ పదవి ఎవరిని వరిస్తుందో తెలుస్తుంది.

## జిల్లా జూనియర్ బాల, బాలికుల హాకీ జట్ల ఎంపిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జూనియర్ హాకీ బాల,బాలికల జట్ల ఎంపిక శనివారం సంతనూతలపాడు మండలం మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు, జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న క్రీడాకారులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారితో జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ ఎంపిక ప్రక్రియను జిల్లా కార్యదర్శి ఏ.సుందరరామిరెడ్డి ఆధ్వర్యంలో పీడీ కే.వనజ, హాకీ అసోసియేషన్ సభ్యులు టి.రవికుమార్, పి.రవి, వై.మాధవరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు మండల ఎస్సై విజయ్ బాబు పాల్గొన్నారు. ఎస్సై విజయ్ బాబు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు డివిఎల్ నరసింహారావు ఎంపికలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, డైట్ సీనియర్ లెక్చరర్ శ్రీనివాసరావు, ఓబుల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఏబిఎన్ మిషన్ కాంపౌండ్‌లోని సమస్యలను పరిష్కరించాలి

### ప్రజాదర్బాల్లో ఎమ్మెల్యేకు విన్నవించిన ఖుద్దూస్

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 9వ వార్డులోని ఏబీఎన్ మిషన్ కాంపౌండ్ లో సమస్యలను పరిష్కరించాలని టిడిపి పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, 225 బూత్ కన్వీనర్ గుడిపాడి ప్రసాదులు కోరారు. శనివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన ఏబీఎన్ మిషన్ కాంపౌండ్ లో సమస్యల గురించి విన్నవించారు. గత ఎన్నో సంవత్సరాలుగా త్రాగు నీరు, సైడ్ కాలవలు సిమెంట్ రోడ్లు వీధిలైట్లు లేక అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి త్వరలోనే ఆ సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

## అధికారులు సేవా దృక్పథంతో పనిచేయాలి

### ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర




కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించి అధికారులతో చర్చించి సేవా దృక్పథంతో త్వరితగతిన సమస్యలకు పరిష్కారం చూపాలని ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే ముక్కు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి ఎమ్మెల్యే వినతి పత్రాలను స్వీకరించారు. అధికారులు బాధ్యతగా పనిచేయాలని, ప్రజలను కార్యాలయాల్లో చుట్టూ తిప్పుకోకుండా పనిచేయగలిగితే అవుతుందని చెప్పాలని, కాకపోతే ఎందుకు చేయలేక పోతున్నాము వివరించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిపోయిందని, లంచం తీసుకునే అధికారులను సస్పెండ్ చేయిస్తానని హెచ్చరించారు.ప్రజాదర్బార్ లో 55 వినతులు రాగా అందులో రెవెన్యూ 35, విద్యుత్ 4, ఆర్‌డబ్ల్యూఎస్ 5, పంచాయితీరాజ్ 4, మున్సిపాలిటీ 3, పోలీసు శాఖ 3, ఆర్ అండ్ బి 1, వంతున అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, డిఎల్డివో శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ రవిశంకర్, ఎంపిడిఓ హనుమంతరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కండే ఝూన్సీరాణికి ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ డిసిసి బ్యాంక్ ఎస్సీ ఎస్టీ డైరెక్టర్స్ ఫొరం మాజీ కన్వీనర్ కండే శ్రీనివాసులు సతీమణి ఝూన్సీరాణికి పలువురు ఘన నివాళులర్పించారు. ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంటలో ఝూన్సీ రాణి సంస్మరణ సభ శనివారం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఒంగోలు మేయర్ గంగాడ సుజాతఝూన్సీరాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఝూన్సీ రాణి ఆదర్శమూర్తి అని అందరినీ కలుపుకొని పోయే తత్వం ఆమె సొంతమన్నారు. ఝూన్సీ రాణి అకాల మరణం చెందటం బాధించిందని ఆమె ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఝూన్సీరాణికి నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, టిడిపి సీనియర్ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వైవి సుబ్బారావు, మంత్రి శ్రీనివాసరావు, టిడిపి నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, కార్పొరేటర్లు అంబటి ప్రసాద్ రావు, బెంగళూరు నరసయ్య, ఎద్దు శశికాంత్ భూషణ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగరాజు రాంబాబు, కామేపల్లి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ యాదాల రాజశేఖర్, త్రోవగుంట మాజీ సర్పంచ్ కట్టా సింగయ్య, మాగుంట కార్యాలయ ప్రతినిధులు పమ్మి బద్రి రెడ్డి నరేందర్ రెడ్డి, ఏఎన్‌యు మాజీ సిండికేట్ నెంబర్ కే.అనిలకుమారి, మాజీ డీఈవో మధుసూదన్ రావు, పిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, మాజీ స్టీల్ బోర్డు మెంబర్ కెపిఎస్ రత్నరాజు, కండే శ్రీనివాసులు కుమారుడు, సుకుమార్, కుమార్తె, నీలిమారాణి, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పని చేయాలి:ఎమ్మెల్యే



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మార్కాపురం మండల కార్యకర్తల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి చోట విజయం సాధించాలని దానికి ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని కోరారు. అనంతరం స్కాన్ చేసి నియోజకవర్గం వ్యాప్తంగా మెంబెర్షిప్ కార్డులు కార్యకర్తలకు పంచాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: జూనియర్ సివిల్ జడ్జి



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థినిలు చట్టాలు పై అవగాహన కల్గి ఉండాలని దర్శి జూనియర్ సివిల్ జడ్జ్ కె.నిఖిత కోరారు. దర్శిలోని బాలికల జిల్లాపరిషత్ హైస్కూల్‌లో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి నిఖిత పోక్సోచట్టం గురించి విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం నేటి సమాజంలో మహిళలకు, విద్యార్థినిలకు ఎదురు అవుతున్న సమస్యలు గురుంచి తెలియ చేసి, వాటికీ పరిష్కార మార్గాలను తెలియచేశారు. న్యాయవాదులు ఎన్.సుబ్బారెడ్డి, పి.మనోహరమ్మ పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ సుమిత్ర బాధితురాలికి ఆర్థిక సాయం

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సూరవారిపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బోయిళ్ళ సుమిత్ర, భర్త బాల్ రెడ్డిలు బెడుసుపల్లి గ్రామానికి చెందిన దమ్ము అల్లూరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న దమ్ము అల్లూరయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాన్ని ఆదుకోవాలని సదుద్దేశంతో తమ సొంత నిధులనుంచి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇబ్బందులు ఉన్న తమకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన దాతలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో క్లాప్ మిత్ర యూనియన్ అధ్యక్షుడు గోపాల్, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధిలైట్ల పనులు ప్రారంభం



జరుగుమల్లి మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో ఉన్న ఎస్సీ ఎస్టీ కాలనీలో గ్రామాల్లో పలు వీధులలో వెలగని వీధిలైట్లపై ఆ గ్రామ సర్పంచ్ నలదల రామారావు శనివారం ఈ పనులపై శ్రీకారం చుట్టారు. అయితే 10 కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన సందర్భంగా తెలిపారు. అంతేకాక పారిశుద్ధ కార్యక్రమాలపై ప్రత్యేక ఏర్పాటు కూడా చేస్తున్నట్లు ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యు.అనిల్ పాల్గొన్నారు.

## బికేవి పాలెంలో వైద్య పరీక్షలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్థానిక తూర్పు గంగవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్న బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో 104 ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం శనివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రాధాన్య మివ్వాలని తెలిపారు. బీపీ షుగర్ హెచ్.బి, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ముగ్గురు గర్భిణీ స్త్రీలకు వారి ఆరోగ్యం పట్ల సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్, ఎంఎల్‌హెచ్ పి.నాగార్జున, ఏఎన్‌యం మంజుల, ఆశా వర్కర్లు కోటేశ్వరమ్మ, ఈశ్వరమ్మ, మరియమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



వేటపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు చేతుల మీదుగా వేటపాలెం పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ శేషగిరిరావు మాట్లాడుతూ ఎండాకాలం సమీపించడంతో పాదచారులు ప్రయాణ సమయంలో దాహంతో బాధపడకుండా ఉండేందుకు ప్రజా సౌకర్యార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు సద్వినియోపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

- బహుజన రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం
- ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా వలపర్ల మోషే బాబు ఏకగ్రీవ ఎన్నిక



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రభుత్వం మిగులు భూములు అన్యాక్రాంతం కాకుండా నిరుపేదలకు పంచాలని బహుజన రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. శనివారం మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల స్థానిక కార్యాలయంలో బహుజన రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పలపాటి నాగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ వడ్లపల్లె శ్రీనివాసులు మాట్లాడుతూ భూమి ఉంటే భుక్తి కలుగుతుంది తద్వారా ఆత్మగౌరవం పెంపొంది సమానత్వం ఏర్పడుతుంది కనుక పేదలకు భూములను పంచి సమానత్వం కోసం పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని తెలిపారు. బహుజన రైతులకు ప్రభుత్వ పరంగా పలు పథకాలు, ప్రోత్సాహకాలు, రాయితీలు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రకాశం జిల్లా బహుజన రైతు సంఘం అధ్యక్షులుగా పెద్దారవీడు గ్రామానికి చెందిన న్యాయవాది వలపర్ల మోష బాబును జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పలపాటి నాగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఉప్పలపాటి నాగయ్య, బహుజన రైతు సంఘం కార్యదర్శి జడ్డా లక్ష్మయ్య, కాకర్ల రాజయ్య, కటికల పిచ్చయ్య, జడ్డా అబ్రహం, బెజవాడ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎంపిడివో



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్ : ప్రతి గ్రామంలో శానిటేషన్ పట్ల కార్యదర్శులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు పేర్కొన్నారు. సంతనూతలపాడులో గల ఎస్.డబ్ల్యూ.పి.సి కేంద్రంలో శనివారం రెండవ రోజున చెత్త నుండి సంపద తయారీపై చీమకుర్తి మండల స్థాయి కార్యదర్శులు, క్లాప్ మిత్రల శిక్షణ తరగతులు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు ఈ.వో.ఆర్.డి.ఎం. రమణమ్మ అధ్యక్షత వహించగా, సంతనూతలపాడు మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్ పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ పట్ల ఎంతో సీరియస్‌గా ఉందని, కార్యదర్శులు తమ తమ గ్రామాల పరిధిలో దీనిపట్ల తగు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సురేష్ బాబు వెల్లడించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, శానిటేషన్, స్ట్రీట్ లైట్స్‌పై నడుం బిగించాలని ఎంపీడీవో సురేష్ బాబు పేర్కొన్నారు. ఈనెల 24న నాగులుప్పలపాడు మండలం, 25న మద్దిపాడు మండలం కార్యదర్శులు, క్లాప్ మిత్రలకు సంతనూతలపాడు లోని చెత్త సంపద తయారీ కేంద్రంలో ఆయా కార్యదర్శులు, క్లాప్ మిత్రలకు శిక్షణ తరగతులు జరగనున్నవి. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా చీమకుర్తి ఈ.ఓ.ఆర్.డి. పి.అజితా, పల్లామల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల కార్యదర్శులు, క్రాప్ మిత్రలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కమలా హైస్కూల్ సిబిఎస్ఇ మార్కాపురం నందు ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలా విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.పవన్ కుమార్, సింధుజ హాజరయ్యారు. పి.పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం కలలు కనాలని ఉన్నత శిఖరాలలో వారిని నిలబెట్టడానికి ప్రీ ప్రైమరీ నుంచే వారిని సిద్ధం చేయాలని సూచించారు. కమలా విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ పి.సింధుజ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వున్న పరిస్థితులను గమనించి నైపుణ్యాధారిత విద్య ఆవశ్యకతను తెలుసుకొని ఈ తరం విద్యార్థులకు అవసరమైన విద్యను అందించాలని సూచించారు. కమలా హైస్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ స్వరూప్ రంజాన్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంలో ఇది పునాది దశ అని ఈ దశలో ఆటల ఆధారిత విద్య, కార్యకలాపాధారిత విద్య అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు చాలా ఆసక్తిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంతేకాకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గొట్టిపాటి లక్ష్మి దంపతులకు కాంట్రాక్టు ఉద్యోగుల కృతజ్ఞతలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఆర్.డబ్ల్యూ.ఎస్ స్కీంలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వం రెండు సంవత్సరాలు నుండి జీతాలు ఇవ్వలేదు.పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ శనివారం దర్శి నగర పంచాయతీ సవటపాలెం రోడ్డులో ఎన్ఏపి త్రాగు నీటి ట్యాంకువద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరముల నుండి దర్శి మండల ఆర్డబ్ల్యూఎస్ స్కీంలో పనిచేస్తున్నామని, చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నామని హనుమంతురావు తెలిపారు. జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్‌లో పనిచేస్తున్న ఉద్యోగకార్మికులను పర్మినెంట్ చేయాలని, అలాగే ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని ఆయన తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం కొరకు ఉద్యోగ కార్మికు ధర్నా జరుగుతున్న సమయంలో జెఈ హనుమాన్బాబు ధర్నా శిబిరం వద్దకు వచ్చి మొబైల్ ఫోన్ ద్వారా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ దృష్టికి తీసుకుపోయరు. ఆయన ఎస్ఈతో మాట్లాడి నెలాఖరు లోపల మంజూరు చేపిస్తానని లలిత సాగర్ హామీ ఇచ్చినట్లు జెఈ తెలిపారు. ఉద్యోగ కార్మికుల కోసం పనిచేస్తున్న దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ లక్ష్మిలకు అభినందనలు తెలిపారు. ఉద్యోగ కార్మికులకు అండగా ఉంటు సమస్యల పరిష్కారం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్‌లకు జిల్లా ఏఐటియుపి జిల్లా కార్యదర్శి కోటం శెట్టి హనుమంతరావు, ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో సింగరకొండ శ్రీను విజయ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## జనరిక్ మందుల దుకాణాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్ : అద్దంకి పట్టణంలో లాయర్ సుభాష్ నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ ఆధార్ మాస్టర్ ఫ్రాంచైజ్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అద్దంకిలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఖరీదైన మందులను అతి తక్కువ ధరలకే అందించేందుకు ముందుకు వచ్చిన జనరిక్ ఆధార్ మాస్టర్ ఫ్రాంచైజ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ జనరిక్ ఆధార్ నిర్వాహకులు, సిబ్బంది, స్థానికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గంగోత్రి వాటర్ ప్లాంట్ అధినేత అనిల్ సేవలు అభినందనీయం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో గంగోత్రి వాటర్ ప్లాంట్ అధినేత పాముల అనిల్ ఏర్పాటు చేసిన చలివేంద్రంను తహసీల్దార్ సుశీల శనివారం ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా వేమూరు వైద్యశాల వైద్యులు డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని,డాక్టర్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దారు సుశీల మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, సిబ్బంది,బాటచారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు.గంగోత్రి వాటర్ ప్లాంట్ పెట్టిన నాటి నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు గంగోత్రి యాజమాన్యం ద్వారా అనిల్ చేస్తున్నారని ఇకముందు కూడా ఇలాంటివి మరెన్నో చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.అనంతరం రోగులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత నాయ కులు బుస్సా నాగరాజు,సామాజిక సేవా కార్యకర్త అన్నే సుశీల,పాముల సాయి చరణ్,డిప్యూటీ తాహాశీల్దారు రవీంద్ర, ఆర్ ఐ సాయి,వీఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే పురుగుల మందుల వాడకం తగ్గి ఖర్చు తగ్గుతున్నట్లు అదేవిధంగా ఆదాయం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని దర్శిగుంటపేట, రేగులచెలక గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వరి, మినుము పంటలు పరిశీలించి తెగుళ్ల నివారణకు పంటల అధికదిగుబడికి పలుసూచనలు చేశారు.ఈసందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరిలో తెగుళ్ల నివారణకు అదే విధంగా పంట అధిక దిగుబడికి చేపట్టవలసిన చర్యలు గురించి వరిపంటలో కాలిబాటలు వేయడం వలన ఎరువులు మందులు పిచికారీ చేయడానికి అనువుగా ఉంటున్నట్లు పంటల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏవో సం పత్ కుమార్, ఏఇఓ పి.శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది చిరంజీవి, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.



## బిజెపిజిల్లాఅధ్యక్షులు శ్రీనివాసులును కలసిన మండల బిజెపి అధ్యక్షులు రమణారెడ్డి

మర్రిపూడి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సంఘం శ్రీనివాసులు శనివారం మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి పొదిలిలో మర్యాదపూర్వకంగా కలిశారు. అందరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామస్థాయి నుండి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మువ్వల పార్థసారథి, నాయకులు సయ్యద్ భాష, మురళి, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల వరలక్ష్మమ్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



పొదిలి, మేజర్‌న్యూస్: విశ్రాంత ఉపాధ్యాయులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారనే సమాచారం తెలుసుకున్న మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్చార్జి, గిద్దలూరు మాజీ శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబు శనివారం ఆమె నివాసంలో కలిసి పరామర్శించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యం కోల్కొని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

### ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సురేష్‌బాబు



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భావితరాలకు నీటి సంపదను అందించాలని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ ఎం.సురేష్‌బాబు కోరారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం సిబ్బంది పట్టణంలో నీటి సంరక్షణ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి ప్రాణవాయువు అయిన నీటిని ప్రతి ఒక్కరూ వృధా కాకుండా చూసుకోవాలని కోరారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపరిటెండెంట్ రాములేటి జిలాని భాష, ఏఇ గల్లా శ్రీనివాసులు, డి ఏ ఓ లావణ్య, సీనియర్ అసిస్టెంట్ ఎం రమణమ్మ, కళాప్రపూర్ణ, జె వెంకటేష్, ఎం శ్రీనివాసులు, వసంత్‌భాను, టివో నవీన్, షేక్ సుల్తాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలపరిషత్ సర్వసభ్య సమావేశం 23వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కే.రాఘవేంద్ర తెలిపారు, కావున సమావేశానికి సర్పంచులు, ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు అందరూ తమ తమ ప్రగతి నివేదికలతో హాజరుకావాల్సి ఉంటుందని ఎంపీడీవో కోరారు.

# భూగర్భ జలాలు పెరిగితేనే తాగునీటి సమస్యకు పరిష్కారం




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అయినముక్కల గ్రామంలో అన్నదాతల్లో చైతన్యం కలిగించి ప్రతి పంచాయతీలో పదికి తగ్గకుండా రాష్ట్రంలో రెండు లక్షల నీటికుంటలు తవ్వాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందని టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డిఅన్నారు. అయిన ముక్కులగ్రామంలో వ్యవసాయ క్షేత్రాల్లో నీటి కుంటలు (ఫారంపాండ్స్) తవ్వకాలకు కూటమి నేతలు, రైతులతో శ్రీకారం చుట్టారు. ఈ మేరకు టీ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత చంద్రబాబు ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఫారంపాండ్స్ తవ్వకాల కోసం రైతులను ప్రోత్సహించిందనీ గుర్తు చేసుకున్నారు. తద్వారా కూలీలకు ఉన్న ఊళ్లోనే వంద రోజులు పని దినాలు కల్పించారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిర్లక్ష్యం చేశారనీ తెలిపారు. మళ్లీ సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ పథకం నిధులతో నీటి కుంటల తవ్వకాలకు శ్రీకారం చుట్టారనీ వివరించారు. రైతు పొలాల్లో నీటి కుంటలు (ఫారంపాండ్స్) తవ్వకాలు చేయడం వల్ల భూగర్భ జలాలు పెంచడంతో పాటు భూమిలో తేమ శాతం, పశువులకు తాగునీరు, పంటలకు పురుగు మందులు పిచికారి నీరు అందుబాటులో ఉంటుందన్నారు. దీంతో రైతులను చైతన్యపరిచి రాష్ట్ర వ్యాప్తంగా ఓ ఉద్యమంలా ఈ కార్యక్రమం చేపట్టనున్నామని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.నాసర రెడ్డి, ఏపీవో వినయ్, ఈసీ చాణిక్య, టిఏలు, ఎఫ్ఏలు, తాతిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల మృతి చాలా బాధాకరం

## ప్రభుత్వపరంగా ఆదుకుంటాం: గొట్టిపాటి లక్ష్మి





దర్శి,మేజర్‌న్యూస్: కురిచేడు చెరువు ప్రమాదంలో ఇద్దరు పిల్లల మృతి చాలా బాధాకరమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు కురిచేడు లోని మాల పల్లెలో గురువారం చెరువులో ప్రమాదవశాత్తు ఇద్దరు చిన్నారులు మృతి చెందడం పట్ల దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన బత్తుల అభిషేక్, బత్తుల పాల్ అనే ఇద్దరు అన్న దమ్ములు చెరువులో ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో మృతి చెందడం తనకెంతో బాధ కలిగిస్తుంది అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా వారికి సహాయం అందిస్తామని డాక్టర్ లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ చెరువులు కాలవలు లో పిల్లలు ఈతకు సరదాకు నీళ్లలో దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అనేకసార్లు ప్రజలకు తెలియజేశాం ప్రజలు చైతన్యంతో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పోలీస్, రెవిన్యూ, ఫైర్ శాఖలు కూడా ప్రజల్లో చైతన్య కలిగించి గ్రామాలలో చెరువులు వద్ద హెచ్చరిక బోర్డులను ఉంచాలని ఆదేశించినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. జరిగిన సంఘటనపై సంబంధిత పోలీస్ శాఖతో మాట్లాడినట్లు డాక్టర్ లక్ష్మి చెప్పారు.

ఏదేమైనా తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, వీఆర్వోలు, స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో చైతన్యం కలిగించాలని మరొక్కసారి ఈ సందర్భంగా కోరుచున్నానని డాక్టర్ లక్ష్మి ప్రజలకు సూచించారు.

# వేసవిలో సాగు చేసే పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి




దర్శి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం సాగు చేసిన పంటల్లో అలాగే వేసవిలో సాగు చేస్తున్న పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన శిక్షణ, సందర్శన కార్యక్రమానికి అధ్యక్షత వహించి వ్యవసాయశాఖ అధికారులకు, రైతాంగానికి ప్రస్తుత పంటలపై, యాజమాన్య పద్ధతులపై యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం రైతులు అవకాశం ఉన్నచోట్ల నీటి తడి ఇచ్చుకోగలిగిన చోట్ల నువ్వుల పంటను సాగు చేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చు అని సూచించారు. మార్చి మాసానికి గాను జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రతినిధిగా వచ్చిన విజయనిర్మల జిల్లాలోని వర్షపాత వివరాలు, సాగు పంటల విస్తీర్ణం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేసిన పంటల్లో నీటి యాజమాన్యం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త వ్యవసాయ పరిశోధన స్థానం డాక్టర్ సి.హెచ్. వరప్రసాదరావు, ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రబాబు, ఎర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, ఒంగోలు, సింగరాయకొండ గిద్దలూరు మండలాల అదనపు వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రజననశాస్త్రవేత్త హరిత, రైతులు హాజరయ్యారు.

# ప్రతి గ్రామంలో టిడిపి జెండా ఆవిష్కరించాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామంలో టిడిపి ఆవిర్భాగ దినోత్సవ సందర్భంగా వెలిగండ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండా తిమ్మలను ఏర్పాటు చేయాలని మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో టిడిపి జెండాను ఆవిష్కరించాలని ఆయన తెలిపారు.



## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి శనివారం నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ సుశీల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరో తరగతికి 40 సీట్లు ఇంటర్ మొదటి సంవత్సరానికి 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. 7, 8, 9, 10 ఇంటర్మీడియట్ సెకండియర్‌కు ఆయా ఖాళీలను బట్టి దరఖాస్తులు ఉన్నామన్నారు. ఏప్రిల్ 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## పేదరికం లేని సమాజం కోసం ప్రభుత్వం కృషి: కమిషనర్




దర్శి, మేజర్‌న్యూస్: పేదరికం లేని సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ కమిషనర్ వై.మహేశ్వరరావు అన్నారు. నగర పంచాయతీ పరిధిలో గల 4వ సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో ఉన్న 20శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పి4 మోడల్-ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10శాతం తెలుగు ప్రవాసులు, అధిక సంపన్న వ్యక్తుల సహకారముతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి పి4 సర్వే నిర్వహించారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని 03, 04 సచివాలయాలకు సంబందించి 04వ సచివాలయం నందు వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై.మహేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, సచివాలయ నోడల్ ఆఫీసర్స్, వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి



దర్శి, మేజర్‌న్యూస్: కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ నీటి దినోత్సవంను కెవికె కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవికె హెడ్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ వ్యవసాయంలో నీటి వినియోగం ఆవశ్యకతను వివరించారు. వ్యవసాయ సాగులో సక్రమంగా నీటి వినియోగం జరగాలంటే మైక్రో ఇరిగేషన్ పద్ధతులను రైతులు అవలంబించినట్లయితే నీటి వినియోగం సమర్థవంతంగా జరుగుతుందన్నారు. దీనివలన తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని సాగు చేసుకోవచ్చునని తెలియజేశారు. నీరు లేనిదే జీవకోటి మనుగడ సాధ్యపడదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నీరు అనేది ఈ జీవకోటిలో ప్రతి జీవికి, ప్రాణికి అవసరం కాబట్టి, నీటిని వృధా చేయకుండా అవసరం మేరకే ఉపయోగించుకొని భవితారాలకు అందించాలన్నారు. నీటి సంరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు డా.టి.వెంకటేశ్వర్‌రెడ్డి, టీ.మానస, బోధనేతర సిబ్బంది, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా వెలుగొండ వేంకటేశ్వరస్వామి తిరునాళ్ల





**స్వామి వారి దర్శనం కోసం ఆలయం వద్ద పోటెత్తిన భక్తులు**

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు**

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గార్లదిన్నె గ్రామంలో కొలువైన శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరునాళ్లు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు ఆలయం వద్ద పోటెత్తారు. భక్తులు స్వామివారికి టెంకాయలు సమర్పించి తమ తమ మొక్కులను తీసుకున్నారు. దీంతో వెలుగొండక్షేత్రం గోవిందనామంతో మారు మోగిపోయింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే వివిధ సామాజిక వర్గాల చెందిన సత్రాలలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో తిరునాళ్లకు వచ్చిన భక్తులకు మంచినీరు, మజ్జిగ పులిహార పంపిణీ చేశారు.తిరునాళ్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దర్శి డి.ఎస్.పి బి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో సిఐ టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనకనమిట్ల,పొదిలి, తర్లపాడు, దర్శి, ముండ్లమూరు , కురిచేడు ఎస్సైలు కే రాజ్ కుమార్, వి వేమన, కే బ్రహ్మనాయుడు, మల్లికార్జున, నాగరాజు, శివ లు తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల వినోదార్థం రాత్రికి ఏడు విద్యుత్ ప్రజలు ఏర్పాటు చేసి వాటిపై వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆయా సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**రెండవ రోజు ఉత్కంఠ భరితంగా సాగిన ఎడ్ల పోటీలు...**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పోటీలు రెండవ రోజు శనివారం ఉత్కంఠభరితంగా జరిగాయి. ఈ పోటీలను తిలకించేందుకు తండోపతండాలుగా ప్రజలు తరలి వచ్చారు. ప్రథమ బహుమతి కైవసం చేసుకునేందుకు ఒంగోలు జాతి ఎడ్లు ప్రదర్శించిన తీరు పల్లె ప్రజలను ఆకట్టుకున్నాయి. ఎడ్ల కేరింతలతో ప్రదర్శన ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఒంగోలు జాతి ఎడ్లను చూసి ప్రజలు మురిసిపోయారు. వీక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక బారికేట్లను ఏర్పాటు చేశారు. తరచూ ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల ఒంగోలు జాతి పశు సంపదను కాపాడుకోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## దేవస్థానం అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఉగ్రను కలసిన ఈవో



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు నిర్మించనున్న అభివృద్ధి పనులపై కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు కలిసి అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా దేవస్థానం మాహాప్రాకారం అదేవిధంగా జాతీయ రహదారి నుండి దేవస్థానం వచ్చు రహదారికి ముఖద్వారం నిర్మాణ నమూనాల ప్రతిపాదనలు ఎమ్మెల్యేకు ఇఓ చూపించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను భక్తులను ఆకర్షించే విధంగా పనులు చేపట్టాలని అదేవిధంగా భక్తులకు అన్నివసతులు కల్పించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఆవరణను తీర్చిద్దేందుకు కృషిచేయాలని త్వరితగతిన దేవస్థానం మహాప్రాకారం, ముఖద్వారం నిర్మాణానికి పనులు ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకుని దేవస్థానం ఆధ్యాత్మిక శోభను కలిగించేలా అభివృద్ధి చేయాలని ఇఓ గిరిరాజు నరసింహాబాబుకు ఎమ్మెల్యే సూచించారు.









## మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

ప్రకాశం/తూర్పు నాయుడుపాలెం, మేజర్ న్యూస్: మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖమంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని స్వయం సహాయక బృందాల సభ్యులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన ఉన్నతి వడ్డీ లేని రుణాల చెక్కులు మంత్రులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది. స్వయం సహాయక బృందాల సభ్యులకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా త్వరలో స్వయం ఉపాధికి రుణాలు ఇవ్వబోతున్నాం. మహిళలకు 50 శాతం సబ్సిడీతో ఈ-ఆటోలు ఇస్తున్నాం, ఈ ఆటోలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. వీటితో పాటు ట్రాక్టర్లు కూడా ఇస్తాం. గ్రామాలలో పాడిపరిశ్రమను పెంచేందుకు సబ్సిడీకి పాడి ఆవులు, గేదెలు ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి కల్పిస్తున్నాం.

హాస్టల్ విద్యార్థులకు బట్టల సబ్బులు, స్నానపు సబ్బులు, షాంపులు, పౌడరు, దువ్వెన కలిగిన కిట్లు ఇవ్వబోతున్నాం. హాస్టళ్లల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి టాయిలెట్ లు శుభ్రంగా ఉంచని హాస్టల్ వార్డెన్లకు ఫైన్లు వేశాం. ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. కొండపి నియోజకవర్గంలోనే రూ. 25 వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశాం. రోడ్లు లేని గ్రామాలలో రోడ్లు వేస్తున్నాం. ఎస్సి కాలనీలో సిసి రోడ్ల పాటు విద్యుత్ స్తంభాలు లైట్లు ఏర్పాటు చేస్తున్నాం. జిల్లా కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ప్రజలు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి కోరారు.

## దేశ అంతర్గత శాంతి భద్రతల పరిరక్షణలో 'సిఐఎస్ఎఫ్' పాత్ర అభినందనీయం: ఎస్పీ





ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశ శాంతి భద్రతలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ప్రముఖపాత్ర పోషిస్తుందని, సురక్షిత తీరం, తీర ప్రాంత పరిరక్షణకు ప్రజలను మమేకం చేసేందుకే లక్ష్యంగా చేపట్టిన సైకిల్ ర్యాలీ అభినందనీయమని జిల్లాఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి (సిఐఎస్ఎఫ్) సముద్ర తీర సైకిల్ ర్యాలీని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్‌కుమార్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు రాకుండా, మాదక ద్రవ్యాల రవాణా సాగకుండా చూడటంలో తీర ప్రాంత ప్రజలు కీలకంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సీఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీ శనివారం ఉదయం ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయమునకు చేరుకుంది. జవాన్లకు పోలీసులు, ఎన్‌సీసీ విద్యార్థులు ఘన స్వాగ తం పలికారు. ర్యాలీలో పాల్గొన్న సిఐఎస్ఎఫ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ వారు చూపుతున్న దేశభక్తి, అంకితభావం ప్రశంసనీయమన్నారు. ఎస్పీ మాట్లాడుతూ సిఐఎస్ఎఫ్ దేశం నలు మూలల అంతర్గత పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని, దేశంలో అత్యున్నత ప్రమాణాలతో భద్రతను అందిస్తున్న పారా మిలటరీ దళం సిఐఎస్ఎఫ్ అని, సముద్ర తీర ప్రాంత ప్రజలలో దేశభద్రత, సమైక్యతను పెంపొందించి దేశ, రాష్ట్ర, జిల్లా ప్రజలను సిఐఎస్ఎఫ్ సిబ్బందితో మమేకం చేస్తూ ర్యాలీ చేపట్టడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ 50 మందితో ఈసైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. 6,553 కిలోమీటర్ల ప్రయాణించి ఈనెల మార్చి 31వ తేదీకి కన్యాకుమారికి చేరుకుంటామన్నారు. సంఘ విద్రోహ శక్తులకు తీరప్రాంత గ్రామాల నుంచి చొరబాటులు ఉండకూడదని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్, ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఒంగోలు టౌన్ సీఐలు నాగరాజు, అజయ్ కుమార్, శ్రీనివాసులు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు సీతా రామిరెడ్డి,రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో సాధికారత సారథులను ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్యే



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రతి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుడు కుటుంబ సాధికారత సారథిగా నమోదు కావాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు. శనివారం వేమూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విధానాల మేరకు ప్రతి 30మందికి ఒక సాధికారత సారథి ఉండాలని పార్టీ నిర్ణయించిందన్నారు. అదే విధంగా పార్టీ సభ్యత కార్డులు సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు అందించాలన్నారు. పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలుపొందిన ఆలపాటికి వేముల్లో జరిగే అభినందన సభ దిగ్విజయం చేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు విధిగా పాల్గొనాలని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగా సాంబిరెడ్డి, జొన్నలగడ్డ విజయబాబు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, దండే సుబ్బారావు, డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, మైనేని మురళీకృష్ణ, శివారెడ్డి, ఎల్లారెడ్డి, గొట్టిపాటి భానుగంగాధర్, వాకా శేషుబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: యువత బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బెట్టింగ్ వలన కలిగే అనర్థాల గురించి జిల్లా ప్రజలకు, యువతకు అవగాహన కలిగించేందుకు జిల్లా ఎస్పీ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మార్చి 22 నుండి ఐపీఎల్ మ్యాచ్లు మొదలవుతున్నాయన్నారు. వీటిని అదునుగా చేసుకొని కొందరు స్వార్థపరులు, చెడు నడత కలిగిన వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్ లకు తెరలేపే అవకాశం ఉందన్నారు. బెట్టింగ్ లకు బలి అవుతున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నారన్నారు. సులభంగా అధిక నగదును అర్జించవచ్చునని యువతకు ఆశ చూపుతూ బెట్టింగ్ ఊబిలో దించుతారన్నారు. ఒక్కసారి బెట్టింగ్ లకు అలవాటు పడితే వాటి నుండి బయటకు రావడం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్ లో ఒకసారి ఆదాయం వచ్చినా పలుమార్లు నష్ట పోవడం జరుగుతుందన్నారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి, చేసిన అప్పులను తీర్చడానికి యువత దొంగతనాలకు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారన్నారు. బెట్టింగ్ అనేది పెనుభూతం లాంటిదని, ఆశ చూపి అధ:పాతాళానికి నెట్టేస్తుందని యువత దానికి బలికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రికెట్ మ్యాచ్ లను వినోదం కోసం మాత్రమే చూడాలని, బెట్టింగులు వైపు మొగ్గు చూపకూడదన్నారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై, తమ ఉజ్వల భవిషత్తు పై దృష్టి సారించాలన్నారు. తమ తల్లిదండ్రుల ఆశయాల సాధన కోసం ఉన్నతంగా జీవించాలన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. బెట్టింగులకు పాల్పడుతుంట్లయితే వారికి నచ్చచెప్పి ఆ ఊబిలో నుండి బయటకు తీసుకురావాలన్నారు. గతంలో బెట్టింగ్ లకు పాలపడిన వారిపై, అనుమానితుల పై నిఘా ఉంచామన్నారు. జిల్లాలో ఎవరైనా బెట్టింగులను నిర్వహించినా, అమాయకులను, యువతను బెట్టింగ్ అను ఊబిలోకి లాగాలని ప్రయత్నించినా ఉపేక్షించబోమని, నిర్వాహకులను గుర్తించి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ లు జరుగుతున్నట్లు తెలిస్తే డయల్ 112/100 కు (లేదా) సంబంధిత పోలీస్ అధికారులకు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.



## కాలువలో మురుగు నీళ్లు తొలగింపు

జరుగుమల్లి మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావ గూడూరు గ్రామంలో కాలువలు మురుగునీరు నిండిపోయి బయటకు పాలుతూ తద్వారా నిత్యం ప్రయాణం చేసే రహదారి నుంచి దుర్వాసన రావడంతో ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి చెప్పిన ఫలితం లేకుండా పోవడంతో పత్రికలలో ప్రచురించడంతో మండల స్థాయి అధికారులు స్పందించి ఆ గ్రామ సర్పంచ్ రామ్మూర్తి శనివారం కాలువలో నిండిపోయి ఉన్న మురుగునీరును జెసిబి సాయంతో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. దీంతో అక్కడ ఉన్న ప్రజలు ఎన్నాళ్ళు చేపట్టారు. అయ్యా ధాన్యాలు పట్టించుకునేవారు లేరయ్యా కాలువల నిండు మురుగునీరు చేరి దుర్వాసన వస్తుంటే కూడా ముక్కు మూసుకుని కాపురాలు చేస్తున్నాం అయ్యా అంటూ అక్కడున్న ప్రజలు మోపయ్యారు. ఏది ఏమైనప్పటికీ కాలువలో మురుగునీరు తీయడంతో అక్కడున్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## వాహనాలను ఎస్సై తనిఖీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డులో శనివారం సాయంత్రం హనుమంతునిపాడులో బైకులను ఆటోలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన ప్రాణ నష్టం జరుగుతుందని హటోలలో పరిమితిని మించి ప్రయాణికులు ఎక్కించుకోవటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అలాగే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని బండి పత్రాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించిన ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. అనంతరం ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు వసూళ్లు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతి ఏడాది మార్చి 31వ తేదీ నాటికి గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న గ్రామాలలో ఇంటి పన్ను బకాయిల వసూలు కార్యక్రమం వాటిపై ప్రత్యేక దృష్టి కల్పించినట్లు ఈఓఆర్‌డి ఎల్ ఏడుకొండలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఎన్ఎన్ కండ్రిక గ్రామంలో మొండి బకాయిలు ఉన్న ఇంటి పనులుపై ప్రత్యేక దృష్టి పెట్టి వసూలు చేసే కార్యక్రమం చేపట్టారు. ఈనెల 31వ తేదీ నాటికి గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న గ్రామాలలో ఇంటి పనుల విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు ఏర్పాటు చేశామని ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని నిర్లక్ష్యం ఇస్తే పంచాయతీ కార్యదర్శిపై మెమోలు జారీ చేస్తామని ఆయన హెచ్చరించారు.

# సెయింట్ ఆన్స్‌లో ప్రపంచ జల దినోత్సవ వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు శనివారం ప్రపంచ జల దినోత్సవ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల జాతీయ సేవా విభాగం సహకారముతో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సెంట్రల్ గ్రౌటండ్ వాటర్ బోర్డ్, మినిస్ట్రి ఆఫ్ జలజ్యోతి మిషన్ నుండి సైంటిస్ట్ డాక్టర్ యం.సుధీర్ కుమార్, గెస్ట్ ఆఫ్ హానర్‌గా చీరాల మునిసిపాలిటి నుండి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, టి.రఘురామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని దుశ్శాలువాతో సత్కరించారు. ఎం.సుధీర్ కుమార్, టి. రఘురామ్ మాట్లడుతూ నీరు ప్రాణాధారమని, మానవ జీవితములో నీటికి చాలా ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. సమావేశంలో హాజరైన వారందరితో చేత నీటి పరిరక్షణకై కృషి చేస్తానని ప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నీటి పరిరక్షణపై విద్యార్థులు వివిధ మోడల్స్‌ను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.టి.కిరణ్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.డి.జ్యోతి స్వరూప్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేస్తే భూమి ఆరోగ్యంగా ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉద్యాన వెలుగు సిబ్బందులతో ప్రదీప్ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం నిర్వహించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం గ్రామ రైతులు తమకు పొలంలో నవధాన్యాలు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఒక ఎకరంలో నైనా ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలన్నారు రైతులు రేఖ పంటలు చేయకుండా పలు పంటలు వేయడం వల్ల అధిక ఆదాయం లాభం పొందవచ్చని మరోసారి భూమి దేవశాతం ఎక్కువగా ఉంటుందన్నారు ప్రతి మహిళ సంఘం ఇంటి దగ్గర కూరగాయలు సాగు చేసుకోవాలని ఇంటి ఖర్చులకు తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జయరాజు మాట్లాడుతూ ప్రతి రైతు కూడా ప్రకృతి సాగు చేయడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు, ధనలక్ష్మి, శ్రీలక్ష్మీ, సుకన్య, ఏవోలు, రైతులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



కనిగిరి, మేజర్‌న్యూస్: సకల జీవరాశి మనుగడకు మూలాధారమైన నీటిని సంరక్షించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పులి వెంకటరెడ్డి పార్కు నందు జల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జల వనరులను పెంచడానికి వాననీటి సంరక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు. ఉపరితల జలం మన అవసరాలకు సరిపోవడం లేదని, భూగర్భ జలాల పెంపునకు ప్రభుత్వాలు చేపట్టిన చర్యలలో పాల్గొనాలని పేర్కొన్నారు.జల వనరులను సంరక్షించి ప్రకృతిని కాపాడుకోవడానికి అందరూ బాధ్యతగా ఉండాలని ఆయన తెలిపారు. వర్షపు నీటిని వృథా చేయకుండా ఒడిసి పట్టుకోవాలని అన్నారు.ప్రతి పట్టణం లో, గ్రామంలో కొళాయిల వద్ద, నీటి సరఫరా ట్యాంకుల వద్ద నీరు వృథా కాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు, రిటైర్డ్ టీచర్ వెంకట సుబ్బయ్య, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అనిల్‌కుమార్ మాతృమూర్తికి మాజీ మంత్రి సురేష్ ఘన నివాళి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి గ్రామ వైస్ సర్పంచ్ దుంప అనిల్ కుమార్ రెడ్డి వారి మాతృమూర్తి దుంప శ్రీదేవి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబుతో మృతి చెందిన దుంప శ్రీదేవి మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. దుంప అనిల్ కుమార్ రెడ్డి కుటుంబానికి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా కల్పించారు వీటితోపాటు మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, మాజీ రాష్ట్ర వైద్య విభాగ అధ్యక్షులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, పైడిపాడు గ్రామ సర్పంచ్ నాగినేని భాస్కర్ చౌదరి, మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, చెంచు రెడ్డి, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు, నివాళులర్పించారు.

## కేజీబీవిలో దరఖాస్తులు ఆహ్వానం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పాలపర్తి సుజాత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతికి 40 సీట్లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసికి 40 సీట్లు అదేవిధంగా 7, 8, 9,10, 12 తరగతిలో మిగిలిన సీట్లు భర్తీ చేయుటకు ఈనెల 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తులను ఏపీకే జీబీవీఏపీసిఎఫ్.ఇన్ ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. ఎవరైతే ఆన్లైన్లో దరఖాస్తు చేస్తారో వారిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని ఆమె తెలిపారు. ఇతర వివరాల కొరకు సెల్ ఫోన్ నెంబర్‌ను 9515838862 ను సంప్రదించాలని తెలిపారు.

## ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: హజ్రత్ మౌల అలి ముష్కిల్ కుషా షేరే ఖుదా వారి యౌమె షహదత్ రంజాన్ మాసం 21వ రోజు సందర్భంగా మన వేటపాలెం మండలం దేశాయిపెట పంచాయతీ విజయ నగర కాలనీ ఆబాద్ నగర్‌లో మస్జిద్ ఎ మునవ్వర్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కస్మూర్ షరీఫ్ దర్గా ముజావర్లు, ఆస్తాన ఎ మష్ కూరియా శిష్య బృందం పాల్గొని హజ్రత్ అలీ వారి దువా ఆశీర్వాదం పొందడం జరిగిందన్నారు.

## జిల్లాలో 12 మంది పోలీస్ శాఖ సిబ్బందికి పురస్కారాలు వెల్లడి

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించే 12 మంది ఉగాది పురస్కారాలను ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ తిరుపతి పాండురంగ విఠలేశ్వర్ కి ఉత్తమ సేవా పథకం, బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు కు మహోన్నత సేవా పథకం, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, అడ్మిన్ ఆర్.ఐ షేక్. మౌలుద్దీన్ లకు సేవా పథకాలు వచ్చారు. బాపట్ల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 7 గురు పోలీస్ సిబ్బందికి సేవా, ఒకరికి ఉత్తమ సేవా పథకాలు వచ్చాయి.



## ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా అమరావతి మండలం నెమలికల్లు గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు వేడుకలో పాల్గొన్నారు.

## వేసవిలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేసవిలో అధిక ఎండల దృష్ట్యా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎంపీపీ డి.వి.లలిత కుమారి శనివారం సంబంధిత మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించాలని ఎంపీడీవో ను కోరారు.ఉపాధి హామీ పనుల ప్రాంతాలలో మంచినీటిని అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బంది సహాయంతో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఉపాధి హామీ కూలీలకు పెంచాలన్నారు. గ్రామాలలోని వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తల సహాయంతో వేసవి దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేయాల న్నారు. ప్రజలందరూ మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లకుండా ఉండాలని వ్యాయామం లాంటివి ఉదయం మరియు సాయంత్రమే చేయాలని కోరారు.తరచూ మంచినీరు మరియు నిమ్మకాయ ద్రావణంతో పాటుగా మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలని కోరారు.ప్యాకింగ్ చేసిన పండ్లను, కూరగాయలను కాకుండా తాజావి వాడితే మేలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకృష్ణ ,ఏఈ పంచాయతీరాజ్ సేతు రామచంద్రరావు,ఏపీవో శివ పార్వతి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణలోని అంశాలను విద్యార్థులకు అందించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: శిక్షణలో నేర్చుకుందాం అంశాలు విద్యార్థులకు అందించినప్పుడే ప్రభుత్వ ఉద్దేశం నెరవేరుతుందని జిసిడిఓ కే.హేమలత అన్నారు. శనివారం సాఫ్ట్ స్కిల్స్‌పై ఇచ్చిన ఐదు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి కేజీబీవీ ఇంచార్జ్ ప్రిన్సిపల్ అరుణకుమారీ అధ్యక్షత వహించారు. జిల్లాలోని పది మండలాల కస్తూరిబా బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న పీజీటీలు, పిఈటిలు, ఒకేషనల్ ఉపాధ్యాయులు సిఆర్టిలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. వాడుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రిసోర్స్ పర్సన్ వై.హరికుమార్ జిసిడివో హేమలత, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అరుణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోక్సో యాక్ట్‌పై అవగాహన: సీనియర్ సివిల్ జడ్జి సుధా



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల సమాజంలో చిన్న పిల్లలపై అనేక చోట్ల లైంగిక వేధింపులు నిత్యం జరుగుతూనే ఉంటున్నాయని ఇలాంటి వారిని కఠినంగా శిక్షించేందుకు ఫోక్సో యాక్టు ఉందని ఈ చట్టంపై విద్యార్థులు అందరికీ అవగాహన ఎంతో అవసరం అని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవధికార సంస్థ చైర్మన్ ఎం.సుధా అన్నారు. శనివారం స్థానిక వీఆర్ఎస్ అండ్ వైరల్ కళాశాలలో విద్యార్థులకు సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఫోక్సో యాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె రెహనాలు ఇరువురు హాజరై మాట్లాడారు. సమాజంలో విద్యార్థులపై జరుగుతున్న లైంగిక వేధింపులు గూర్చి వివరిస్తూ వాటిని చట్ట ప్రకారం ఎలా ఎదుర్కోవాలి అనే పలు విషయాలపై వారికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు అందరూ గుడ్ టచ్ బ్యాట్ టచ్‌పై అప్రమత్త అవసరం అన్నారు. అయితే పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే కామాంధులను కఠినంగా శిక్షించేందుకు 2012 ఫోక్స్ చట్టం వచ్చింది అని దీని ద్వారా నేర నిరూపణ జరిగితే 10 నుండి 20 సంవత్సరాల వరకు శిక్షలు పడే అవకా శలు ఉన్నాయి అన్నారు. విద్యార్థుల అందరూ బాగా చదివి తల్లి దండ్రుల ఆశయలకు అనుగుణంగా అభి వృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్, ఒన్ టౌన్ సిఐ శ్రీని వాస్, టూ టౌన్ సిఐ భూషణం, పిఎల్ విఎస్ మతిన్, సాయి కృష్ణ, ఇమ్మానియేలు, సుభాని పలువురు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ 94వ వర్థంతి, కొవ్వొత్తుల ప్రదర్శన




ఒంగోలు, మేజర్‌న్యూస్: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 94 వర్ధంతి మార్చి 23 తేదీన పురస్కరించుకొని నగరంలో మంగమూరు రోడ్డ్ బైపాస్ సిగ్నల్ జంక్షన్ దగ్గర కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి దానియేలు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం పోరాటంలో కేవలం 23ఏళ్లకే ఉరి కంభాన్ని ముద్దాడి ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని మార్చి 23 తేదీన పురస్కరించుకుని, మాదకద్రవ్యాలను, అత్యాచారాలను అరికడుదాం - యువత భవిష్యత్తుని కాపాడుకుందాం అనే నినాదంతో నగరంలో అనేక కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. నేడు భారతదేశంలో యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు అరికట్టాలని వాటిని అరికట్టినప్పుడే యువత భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు రాంబాబు, నవీన్, టీ.దాసు, సురేష్, సిఐటియు నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న టూరిస్ట్ బస్సు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉప్పుగుండూరు వద్ద ఆగి ఉన్న లారీని టూరిస్ట్ బస్సు ఢీకొట్టిన ఘటనలో పదిమందికిపై పైగా విద్యార్థులు గాయపడిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే కృష్ణా జిల్లా, మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల బస్సు విహారయాత్రకు వెళ్లి తిరిగొస్తుండగా ఉప్పుగుండూరు సమీపంలోని బైపాస్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి రోడ్డు ప్రమాద ఘటనపై అధికారులను వివరాలు తెలుసుకొని, ఒంగోలులోని రిమ్స్ హాస్పటల్ ని సందర్శించి గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో నాగులప్పలపాడు మండల తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ల మనోజ్ కుమార్ తదితరులు పరామర్శించారు.

# ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మాదిగ కులస్తుల 30 సంవత్సరాల నాటి కల, పోరాటం ఈ ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ శనివారం ఎంఆర్పిఎస్ పురిటి గడ్డ అయినటువంటి ఈదుమూడి గ్రామంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు తెలుగు రాష్ట్ర రెండు ప్రభుత్వాలు ఆమోదం తెలపడంతో పార్టీలకు అతీతంగా రెండు రాష్ట్రాలకు కృతజ్ఞతలు తెలిపారు. బావ సాహెబ్ అంబేద్కర్ రాసిన 15 శాతం రిజర్వేషన్ 59 కులాలకు అందవలసి ఉండగా కేవలం నాలుగైదు కులస్తులు మాత్రమే ఆ లబ్దిని ప్రస్తుతం పొందుతున్నారన్నారు. 1994 ముందు ఎమ్మార్పీఎస్ ప్రారంభం ముందు ఎవరు మాదిగ అని చెప్పుకోలేదని ఎంతోమంది మాదిగల పోరాట స్ఫూర్తి,కృషితో నేడు గర్వంగా చెప్పుకోగలుగుతున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి మాదిగలకు కల్పించిన రిజర్వేషన్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఆర్డినెన్స్ కాకుండా చట్టం చేయాలని కోరారు. చట్టం చేయడం ద్వారా మాత్రమే మాదిగలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పానుగంటి శాలెం రాజ్, ఏటుకూరి విజయ్, వెంకటేశ్వర్లు,శ్రీధర్, స్టాలిన్, బెల్లంకొండ గోపి, వైయస్ రాజు,శ్రీరామ్, సుభాషిని, చంద్ర లీల, బుజ్జమ్మ, సుమతి, మల్లెల ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించుటకు వారం రోజులు గడువు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘమునకు 2024 2025 ఆర్థిక సంవత్సరమునకు గానూ చెల్లించవలసిన ఇంటి పన్నులు, నీటి చార్జీలు, ఖాళీ స్థలము పన్నులు చెల్లించుటకు ఇంకనూ వారం రోజులు మాత్రమే వున్నది. కావున ఇంకనూ చెల్లించని ఆస్థి యజమానులు వెంటనే పురపాలక సంఘం లో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్ నందు గాని, వార్డు సచివాలయము నందు గాని, ఆన్లైన్ నందు గాని మీ యొక్క పన్నులను చెల్లించి తగు రశీదు పొందవలెను. చివరి రెండు రోజులు అనగా తేది. 30.03.2025 ఉగాది పండుగ, తేది.31.03.2025 రంజాన్ పండుగ కారణంచే శెలవు దినములైనప్పటికి పన్నులు చెల్లించుకొనబడునని తెలియజేశారు పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి.



## నీరు సమస్త జీవానికి మూలం నీటిని సంరక్షించడం మన బాధ్యత

**- ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రతీ నీటి బొట్టు చాలా విలువైనదని, నీటి బొట్టును వృధా చేయడం మన భవిష్యత్తును కోల్పోవడమేనని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. 'ప్రపంచ జల దినోత్సవం' సందర్భంగా గిద్దలూరు మండలం, తిమ్మాపురం గ్రామంలో పలు ఇంకుడు గుంతలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ నీరు లేదంటే సమస్త జీవరాశుల మనుగడ లేదని, కనుక ప్రతి నీటి బొట్టును దాచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు నీటిని ఆదా చేసే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని, నీటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమ ంలో స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, పంచాయతీరాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఎండీవో రమణారెడ్డి, ఎన్ఆర్ఈజిఎస్ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బంది, తెలుగుదేశం సర్పం చులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపట్ల ఫార్మసీ ప్రతిభోత్సవ్ ముగింపు వేడుకలు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఫార్మసీ కళాశాలలో రెండవ రోజు ప్రతిభ వేడుకలలో పలు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించారు. వివిధ ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ముగింపు వేడుకలకు శనివారం ముఖ్యఅతిథిగా వి. వీరనారాయణ సీనియర్ జనరల్ మేనేజర్( నాట్ కో ఫార్మా లిమిటెడ్ ) పాల్గొని విద్యార్థులను ఉద్దేశిస్తూ మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా జెనరిక్ మెడిసిన్ ఎంతో ప్రాధాన్యత ఉన్నది అని, కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ పేరుతో ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నైపుణ్యతలో ఉన్నతమైన అవకాశాలను పొందవచ్చు అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉన్నత విద్యలో బంగారు పతకాన్ని సాధించిన కళాశాల పూర్వ విద్యార్థిని జి. వసంతలక్ష్మి, బంగారు పతకాన్ని సాధించిన ఎన్.సి.సి విద్యార్థి ఎన్. శ్రీకాంత్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోపాల కృష్ణమూర్తి, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ దొడ్డపునేని వెంకయ్య చౌదరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట ప్రాంత రైతులకు ఫారం పాండ్ పనులు అత్యంత మేలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మెట్ట ప్రాంత రైతులకు ఫారం పాండ్ పనులు అత్యంత మేలు చేకూరుస్తాయని, జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకం నిధులతో ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చే పనులకు ప్రాధాన్యత ఇస్తుందని, రైతులందరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవలసినది గా ఎంపీడీఓ మహబూబ్ బాషా కోరారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం ఇమ్మడి చెరువు గ్రామంలో ఫారం పాండ్ పనిని లాంచనంగా ప్రారభి ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, ఏపిఓ శ్రీనివాస నాయక్, ఇసి మనోహర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లమల అడవిలో కన్నడ భక్తుల పాదయాత్ర

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈనేపథ్యంలో దేవాదిదేవుడిని తనివితీరా దర్శించుకునేందుకు నల్లమల అడవి మార్గం గుండా కాలినడకన పాదయాత్రగా కన్నడ భక్తులు వేలాది తరలివస్తున్నారు. నల్లమల అంత ఓంకారనాదంతో ప్రతిధ్వనిస్తోంది ఉగాది పర్వదినం సమీపిస్తుండటంతో శ్రీగిరి మల్లయ్యను ధ్యాన మల్లన్న తండ్రి అదుకో అంటూ ఆర్తితో పిలుస్తూ శ్రీగిరి కొండకు చేరుకుంటున్నారు. నల్లమల అరణ్యం గుండా కాలినడకన వస్తున్న వారికి దేవస్థానం పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించింది. ఆత్మకూరు సమీపంలోని వెంకటాపురం గ్రామం వద్ద మంచినీటి సౌకర్యం గతం కంటే బాగుందని అయితే అటవీ మార్గం మధ్యలో కొద్దిగా ఇబ్బంది ఉన్న ఏర్పాట్లు బాగున్నాయని కన్నడ భక్తులంటున్నారు. నల్లమల బాటలన్నీ మల్లన్న సన్నిధి వైపే కన్నడ భక్తుల భజనలతో మార్మోగుతున్న అడవి మార్గంలో బీమకొలను మీదుగా కొండెక్కి కన్నడిగులు పాదయాత్రగా నడుచుకుంటూ వస్తున్నారు. ఉగాదికి మల్లన్న కోసం కన్నడ భక్తులు భక్తులు ఎండను సైతం లెక్కచేయక ఆడపడుచుకు సారేతో తరలివస్తున్న భక్తులు భ్రమరాంబ అమ్మవారిని తమ ఆడపడుచుగా భావించే కన్నడి గులు చీర సా రెలతో ఎండను సైతం లెక్కచేయకుండా తరలివస్తున్నారు. నల్లమల బాటలన్నీ మల్లన్న సన్నిధి వైపు అన్న చందంగా కన్నడ భక్తుల భజనలతో మారుమోగుతుంది శ్రీశైలం.

## నీటిని సంరక్షించుకోవడం ముఖ్యం: ఎంపిడివో



చీమకుర్తి, మేజర్‌న్యూస్: నీటిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని చీమకుర్తి ఎంపీడీవో కే రాఘవేంద్ర పేర్కొన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా చీమకుర్తి మండలంలోని పి.నాయుడుపాలెం గ్రామంలో శనివారం నీటి గుంటకి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి హాజరైన ఎంపీడీవో కే రాఘవేంద్ర మాట్లాడుతూ కుంటలలో నీరు నిల్వ చేయడం వల్ల చుట్టూ భూగర్భ జలాలు పెరిగి పంటల దిగుబడి అధికమవుతుందన్నారు, అంతేకాకుండా భవిష్యత్తులో నీటి ఎద్దడి నుంచి రైతులను కాపాడటానికి ఈ కుంటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ పి.శంకర్, ఉపాధి హామీ పథకం ఏపీఓ రాఘవ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడపరాజుపల్లెలో కీటక జనిత వ్యాధుల నియంత్రణపై అవగాహన



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కడప రాజుపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చింతల దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని కడప రాజు పల్లె గ్రామంలో శనివారం కీటక జనిత వ్యాధుల నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్ర్యమంలో మండల ప్రాదమిక పాఠశాల, ఎస్సీపాలెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఇంట్లో మరియు పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తద్వారా వచ్చు వ్యాధులూ మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులూ దరిచేరవు అని కూడా చెప్పారు. లార్వా సర్వే నిర్వహించారు. దోమతెరలు ఉపయోగించాలని కూడా చెప్పారు.ఈ కార్ర్యమంలో దోర్నాల సబ్‌యూనిట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, ఆరోగ్య కార్యకర్త సుబ్బాయమ్మ, ఆశా కార్యకర్త ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, ఆయా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫారం ఫండ్ శంకుస్థాపనలో ఎరిక్షన్‌బాబు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలో ఫారం పాండ్‌కు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యర్కమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లకుండా చూడాలి : ఆర్డీఓ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు దొర్లకుండా చూడాల్సిన బాధ్యత బూత్ లెవల్ అధికారులదేనని ఎన్నికల నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కనిగిరి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని బూత్ లెవల్ అధికారులకు తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయుటకు శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఓటర్ల నమోదు కొరకు రాబడిన ధరఖాస్తులను వారం రోజులలో విచారణ చేసి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో మరణాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా తయారుకు సంభందించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు ఏ.రవి శంకర్, బివి రమణారావు, మంజునాధరెడ్డి, దిలీప్ కుమార్, సువర్ణ, బూత్ లెవల్ అధికారులు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాలను అభివృద్ధి చేయండి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చెత్త సంపద కేంద్రాలను అభివృద్ధి చేసుకోవాలని ఈవోపీఆర్డి ఒంగోలు అన్నమ్మ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి చెత్త సంపద కేంద్రాన్ని ఆమె పంచాయతీ కార్యదర్శి గిరిధర్ తో కలిసి పరిశీలించారు. ఈవోపీఆర్డి మాట్లాడుతూ చెత్త సంపద కేంద్రాల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామాల అభివృద్ధికి వినియోగించాలన్నారు. వర్మీ కంపోస్టు తయారీ అన్ని కేంద్రాల్లో ప్రారంభించాలన్నారు. పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య కార్మికుల ద్వారా తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే మూడురకాల బుట్టలను అందజేసే విధానాన్ని గ్రామంలో వున్న నివాసితులను అడిగితెలుసుకున్నారు. అదే విధంగా తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే ప్రక్రియ గురించి ఇంటి యజమానులను ఆరాతీశారు. గ్రామంలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను ప్రతి శుక్రవారం క్లీన్ చేసే విధానాన్ని పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరిధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో కమిషనర్ పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరపాలక సంస్థ కమీషనర్ శనివారం 12,13 డివిజన్ పరిధిలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్, శానిటరీ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, ఆయా డివిజన్లో చేపట్టిన, చేయవలసిన అభివృద్ధిపనుల గురించి నగరపాలక సంస్థ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత ఆయా డివిజన్‌లలో పర్యటనలో భాగంగా డివిజన్‌లో గల కాలువలను శుభ్రపరచ వలసిందిగా శానిటరీ ఇన్స్పెక్టర్‌కి ఆదేశాలు ఇచ్చారు. అలానే కొత్తపట్నం బస్టాండ్ వైపు గల ప్రధాన కాలువ పాడైపోయిన కారణంగా కొత్తకాలువకి నిర్మాణానికి అంచనాలు తయారుచేసి తొందరగా టెండర్లు పిలవవలసిం దిగా ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలానే 12 వ డివిజన్‌లో గల కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించి దానిని అభివృద్ధి చేసేవిధంగా ప్రణాళికలు రూపొందించాలని ఎంఇకి సూచించారు. ఈ పర్యటనలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావుతో పాటు, 13వ డివిజన్ కార్పొరేటర్, 12వ డివిజన్ కార్పొరేటర్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ కటారి నాగేశ్వరరావు, చంద్రయ్య, డిఇ పద్మజ, ఏఇ రాజశేఖర్, 5వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడిపాలం సచివాలయాల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కమీషనర్ గారు ఈ రోజు నెహ్రూ నగర్, గద్దలగుంట 01, మామిడి పాలం సచివాలయములను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా స్టాఫ్ హాజరు, మూవ్మెంట్ రిజిస్టర్లను పరిలిసించి, రిజిస్టర్లలో సంతకం లేని సిబ్బందికి షోకాజ్ నోటీస్ ఇవ్వవలిసినదిగా ఆదేశాలు ఇచ్చారు. తరువాత ఆయా సచివాలయా పరిధిలో జరుగుతున్న హౌసింగ్ రివరిఫికేషన్, ఇతర సర్వేల పురోగతిని కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ రివెరిఫికేషన్ ను రేపటిలోగా తప్పనిసరిగా పూర్తిచేయాలి ఆదేశాలు ఇచ్చారు. అలా చేయని ఎడల వారిపై చర్యలు తీసుకొంటామని సిబ్బందిని హెచ్చరించారు. ముందస్తు అనుమతులు లేకుండా సెలవల్లో ఉన్న సచివాలయ సిబ్బందికి షోకాస్ నోటీస్ జారీ చేయమని నగరపాలక సంస్థ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.

## ఎన్టీఆర్‌పార్క్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కమీషనర్ శనివారం ఒంగోలు నగరంలోని 37వ డివిజన్‌లోని ఎన్టీఆర్ పార్క్‌లో వాకింగ్ ట్రాక్ ఇతర అభివృద్ధి పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ పార్క్‌లో వాకింగ్ ట్రాక్ మరియు ఇతర అభివృద్ధి పనులను సుమారు రూ.27 లక్షలతో చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, 37వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాల్, ఎంఇ చంద్రయ్య, డిఇ అనిల్, ఇంచార్జ్ %ూజు% నాగార్జున గారు, వర్క్ కాంట్రాక్టర్, సచివాలయ సిబ్బంది మరియు వాకర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు .

## జార్జి కళాశాలలో ముగిసిన జాతీయస్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ ' ఎమ్మర్జ్ 2025'



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహించ బడుచున్న ఎమెర్జ్ 2025 ముగిసింది. ఈ కార్యక్రమంలో దాదాపు 200 టెక్నికల్ పేపర్లు, 50 పోస్టర్ ప్రసెంటేషన్లలో దాదాపు 10 కళాశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం నిర్వహించిన వాలిడిక్టరీ కార్యక్రమంలో వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, ప్రోత్సాహక బహుమతులను కళాశాల సాంకేతిక సలహాదారు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అందజేశారు. కళాశాల అందించే యిలాంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని పోటీ ప్రపంచంలో నెగ్గాలని తద్వారా కళాశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆదిమూలపు సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం.మస్తానయ్య, కన్వీనర్లు డాక్టర్ పి.పి.ఎస్.నాయక్, ప్రొఫెసర్ వై.వి.ఆది సత్యన్నారాయణ, వివిధ విభాగ అధిపతులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న ఇళ్ల స్థలాలు కోసం చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి : సిపిఎం నేతలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ ఎన్నికలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 24న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం చీరాల ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబురావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పేరాలలోని సీఐటీయూ కార్యాలయంలో సిపిఎం నాయకులు ఎం.వసంతరావు, ఎల్.జయరాజులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం రాష్ట్ర వ్యాపితంగా నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చీరాల పట్టణంలో వివిధ వార్డుల్లో ఈ యాత్ర నిర్వహించామన్నారు. ఈ యాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రజలు సిపిఎం పార్టీ దృష్టికి తీసుకువచ్చారన్నారు. గతంలో పాలకులు ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు స్లిప్పులు మాత్రమే ఇచ్చి పట్టాలు ఇవ్వలేదు అన్నారు. దాదాపు గా 2 దశాబ్దాలుగా ఇళ్ల స్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండ్‌తో ఈనెల 24వ తారీఖున చీరాల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను ప్రజలు విజయవంతం చేయాలన్నారు.

## సిద్దు వెంకట సుబ్బారావుకు స్వర్ణనంది జాతీయ పురస్కారం



పంగులూరారు, మేజర్‌న్యూస్: సామాజిక రంగం, సేవారంగంలో (కార్పెంటర్, అన్నదానం ) విశేష కృషి చేస్తున్న విశేష సేవలు అందిస్తున్న శ్రీ విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్ట్ వ్యవ స్థాపక క చైర్మన్ సిద్దు వెంకట సుబ్బారావు కు జాతీయ పురస్కారం అందుకోనున్నారు. తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్, మాచవరం సేవా ఫౌండేషన్ వారు ఏర్పాటుచేసిన స్వర్ణ నంది జాతీయ పురస్కారంకు సిద్దు వెంకట సుబ్బారావు ఎంపికయ్యారు. గతంలో జాతీయస్థాయిలో ఢిల్లీలో దారుశిల్పి విశ్వకర్మ అవార్డును రెండు తెలుగు రాష్ట్రాలలో సాధించిన ఏకైక వ్యక్తిగా సిద్దు వెంకట సుబ్బారావు ప్రఖ్యాతి చెందారు. దీంతో జెపంగులూరు మండల విశ్వ బ్రాహ్మణ సంఘీయులు అందరూ హర్షం వ్యక్తం చేసారు.